జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 14 సంచిక 347 విశాఖపట్నం | బుధవారం 01 సెప్టెంబరు 2021 | 8 పేజీలు | వెల : 5.00



## మూడు రాజధానులకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి**

చిత్తూరు,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: మూడు రాజధానులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అన్నారు. సీఎం ఎక్కడి నుంచి పరిపాలిస్తే అదే రాజధాని అవుతుందని ఆయన తెలిపారు. అది విశాఖ కావచ్చు, విజయవాడ కావచ్చు.. ఇంకొకటి కావచ్చు అని గౌతమ్ రెడ్డి వాఖ్యనించారు.

## టోక్యోలో దుమ్మురేపుతున్న భారత అథ్లెట్లు..

## 10కి చేరిన పతకాల సంఖ్య



టోక్యో,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: పారాలింపిక్స్‌లో భారత అథ్లెట్లు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ పతకాలు కొల్లగొడుతున్నారు. రియో ఒలిపింక్స్ స్వర్ణ పతక విజేత మరియప్పన్ తంగవేలు పురుషుల హై జంప్‌లో దేశానికి రజత పతకం అందించాడు. ఈ రోజు జరిగిన టీ63 ఈవెంట్‌లో మరియప్పన్ రజత పతకం సాధించగా, ఇదే ఈవెంట్‌లో శరద్ కుమార్ కాంస్య పతకం సాధించాడు. దీంతో టోక్యో పారాలింపిక్స్‌లో భారత్ సాధించిన పతకాల సంఖ్య 10కి చేరుకుంది. కాగా, అమెరికాకు చెందిన శామ్ గ్రెవె స్వర్ణ పతకం గెలుచుకున్నాడు. భారత పారాలింపిక్స్ చరిత్రలో ఇన్ని పతకాలు సాధించడం ఇదే తొలిసారి. రియో పారాలింపిక్స్‌లో కాంస్యం గెలుచుకున్న వరుణ్ భాటి ఈసారి ఏడో స్థానంతో సరిపెట్టుకున్నాడు. 1.86 మీటర్ల మార్కును చేరుకున్న తర్వాత బంగారు పతకం కోసం తంగవేలు, శామ్ గ్రెవె మధ్య తీవ్ర పోటీ నెలకొంది. 1.88 మీటర్ల మార్కును చేరుకునేందుకు మరియప్పన్ మూడుసార్లు విఫలం కాగా, శామ్ మూడోసారి విజయం సాధించాడు. రియోలో తంగవేలు 1.89 మీటర్లు జంప్ చేసి బంగారు పతకం గెలుచుకోగా, అప్పుడు శామ్ రజతం గెలుచుకున్నాడు. ఇప్పుడు ఈ పతకాలు తారుమారు అయ్యాయి.

## జగన్ రెండు రోజుల కడప జిల్లా పర్యటన



అమరావతి,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు, రేపు వైఎస్సార్ కడప జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా రేపు మధ్యాహ్నం 3.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి కడప బయలుదేరనున్నారు. సాయంత్రం 4.50 గంటలకు ఇడుపులపాయ చేరుకుని పార్టీ నాయకులతో మాట్లాడి, వైఎస్సార్ ఎస్టేట్‌లోని గెస్ట్‌హౌస్‌లో రాత్రికి బస చేస్తారు. గురువారం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఉదయం 9.30 గంటలకు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాల్గొని నివాళులు అర్పించనున్నారు. ఆ తర్వాత పార్టీ నాయకులతో సీఎం జగన్ భేటీ అవుతారు. అదే రోజు ఉదయం 11.30 గంటలకు కడప ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరి 12.45 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## నిర్మలా సీతారామన్‌తో మంత్రి బుగ్గన భేటీ



న్యూఢిల్లీ,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అనంతరం బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పందిస్తూ.. అన్ రాక్ అల్యూమినియం కంపెనీ వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అన్ రాక్ కంపెనీ అంతర్జాతీయ న్యాయస్థానంలో ఉన్న ఆర్బిట్రేషన్ కేసుపై చర్చించినట్లు బుగ్గన పేర్కొన్నారు. ఆ సంస్థకు అవసరమైన బాక్సైట్‌ను సరఫరా చేసేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. న్యాయపరంగా కేసు పరిష్కారమైతే ఒక పెద్ద కంపెనీ రాష్ట్రానికి వస్తుందన్నారు. అంతే కాకుండా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ సంస్థల ఏర్పాటు గురించి కేంద్ర మంత్రితో చర్చించినట్లు ఆయన వెల్లడించారు. వీటిని నెలకొల్పేందుకు అవసరమైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. విద్యా సంస్థలు, నైపుణ్య శిక్షణ అభివృద్ధి సంస్థలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వీలైనన్ని ఉండాలన్నది సీఎం జగన్ ఉద్దేశం అని తెలిపారు. పోలవరం అంశం నిధుల విడుదల ప్రోగ్రెస్‌లో ఉందన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే టీడీపీ ఆరోపణలు

తమ రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రం పాడైపోయిన పర్వాలేదనే తరహాలో టీడీపీ ఆలోచిస్తోందని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన దుయ్యబట్టారు. టీడీపీ దుర్మార్గానికి మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అప్పులపై తెలుగుదేశం పార్టీ అనవసరపు రాద్ధాంతం చేస్తోందని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో పేదలను కాపాడడం కోసం అప్పులు తీసుకొచ్చామని, తెలుగుదేశం హయాంలో కరోనా లేనప్పటికీ అప్పులు చేశారని మంత్రి బుగ్గన అన్నారు. కరోనా కారణంగా పెరగాల్సిన ఆదాయం పడిపోయిందని, అందుకే ఈ పరిస్థితుల్లో అప్పులు చేయక తప్పడం లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వసనీయతను దెబ్బతీసేలా టీడీపీ ప్రవర్తిస్తోందని, ఆ పార్టీ ప్రవర్తన కారణంగా మొత్తం రాష్ట్రానికే నష్టం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

## నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదు: ఏపీ హైకోర్టు



అమరావతి,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: కర్నూలులో మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త ఏర్పాటుపై దాఖలైన పిటిషన్‌లపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. క్యాబినెట్ మంత్రులతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని.. పార్టీలుగా చేసి అందరికీ నోటీసులు జారీ చేయాలని పిటిషనర్ కోరారు. కాగా పిటిషనర్ వాదనను ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. క్యాబినెట్ మంత్రులకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదని కోర్టు తేల్చి చెప్పింది. మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త ఏర్పాటుపై దాఖలైన పిటిషన్లు అన్ని కలిపి వింటామన్న హైకోర్టు.. కోర్టు ఇచ్చే తుది తీర్పునకు అనుగుణంగానే కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని తెలిపింది. కాగా తదుపరి విచారణ 5 వారాలకు వాయిదా వేసింది.


## వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్‌లో ఏపీ మరో రికార్డు



అమరావతి:,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్‌లో ఆంధ్రప్రదేశ్ మరో రికార్డు సొంతం చేసుకుంది. వ్యాక్సినేషన్‌లో మూడు కోట్ల డోసుల మైలురాయిని తాజాగా అధిగమించి రికార్డు సృష్టించింది. ఆరుకోట్ల జనాభాలో సగం మందికి పైగా వ్యాక్సినేషన్ వేసిన రాష్ట్రంగా ఏపీ గుర్తింపు పొందింది. కాగా, కేంద్ర ప్రభుత్వం నుంచి మరిన్ని డోసులు వస్తే రాబోయే రెండు నెలల్లోనే మొత్తం వ్యాక్సినేషన్ పూర్తి చేస్తామని ఏపీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థల సహకారంతో ఏపీలో శరవేగంగా వ్యాక్సినేషన్ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. నేటి స్పెషల్ డ్రైవ్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 8.50 లక్షల మందికి వ్యాక్సిన్ వేసినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ఇ?ప్పటివరకు మొత్తంగా 3,00,87,377 మందికి వ్యాక్సిన్ వేశారని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు తొలిడోసును 2,16,64,834 మంది వేసుకోగా.. రెండు డోసులు వేసుకున్నవారు 84,22,543 మందిగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొన్నారు.

## బెంగాల్‌లో బీజేపీకి మరో భారీ షాక్!

**బీజేపీకి గుడ్‌బై చెప్పిన మరో బీజేపీ ఎమ్మెల్యే బిశ్వజిత్ దాస్**



కోల్‌కతా,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ బాగ్డా ఎమ్మెల్యే బిశ్వజిత్ దాస్, పార్టీ కౌన్సిలర్ మనోతోష్ నాథ్ తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే తన్మయ్ ఘోష్ టీఎంసీకి పార్టీలో చేరిన 24 గంటల్లోనే మరో ఎమ్మెల్యే అదే బాట పట్టడం విశేషం. బెంగాల్‌లో అధికారాన్ని చేజిక్కించుకున్న తరువాత కేంద్రంలో బీజేపీకి అధికారాన్ని దూరం చేయడమే లక్ష్యంగా బెంగాల్ టీఎంసీ చీఫ్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దూసుకు పోతున్న తరుణంలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీ సీనియర్లు ముకుల్ రాయ్, తన్మయ్ ఘోష్ తరువాత, ఇప్పుడు మరో బీజేపీ ఎమ్మెల్యే బిశ్వజిత్ దాస్, పార్టీ కౌన్సిలర్ మనోతోష్ నాథ్ మంగళవారం కోల్‌కతాలో టీఎంసీ కండువా కప్పుకున్నారు. కొన్ని అపార్థాల కారణంగా గతంలో కొన్ని మార్పులు జరిగాయని కానీ ఇపుడు తిరిగి తన ఇంటికి చేరుకున్నానంటూ ఈ సందర్భంగా బిశ్వజిత్ సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలకు తన సేవలు కొనసాగుతాయన్నారు. కాగా పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ అనూహ్యంగా విజయాన?న్ని సొంతం చేసుకుంది. దీంతో ఈ ఎన్నికల్లో టీఎంసీకి ఓటమి తప్పదనే అంచనాలతో టీఎంసీ నుంచి బీజేపీలోకి జంప్ చేసిన పలువురు నేతలు తాజాగా టీఎంసీ బాటపడుతున్నారు. ఇప్పటికే ముకుల్ రాయ్ తోపాటు కొంతమంది సీనియర్ నేతలు టీఎంసీ పార్టీలోకి చేరిన సంగతి తెలిసిందే.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్దాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిథ్యం కలిగివుంటుంది

Page No. 2

ఆశయాలు

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

1. చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
2. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట. వాటి వివరాలను సంస్థ నోటిస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
3. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
4. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంద విద్యను అందించుట.
5. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు /రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
6. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
7 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి,
8. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వా ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
9. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
10. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
11. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
12. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
13. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
14. భూమిలేని ముస్లింలకు, కిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
15. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
16. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
17. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
18. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
19. ఎన్నికల్లో డబ్బులు వంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

అసక్తి ఉన్నవారు సంప్రదించగలరు
Central Working Committee Members :

జె.బి. రాజు బహుజన IIS-vrs
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ
ఆరెపల్లి రాజేందర్
డా॥ పి. పరమ శివన్
Sn. ప్రొ॥ ఆర్. శ్యామ్ సుందర్
నేరెళ్ళ కోటేశ్వరరావు
Sn. ప్రొ॥ డా॥ ఎన్. వెంకటేశ్వర్లు
డా॥ పెద్దపల్లి అప్పారావు
నిశాంత్ బహుజన
ఆల్‌మెన్ రాజు
గుంజి నరసింహా రావు
ఉప్పు సత్యనారాయణ
యం. పద్మ శర్మ
దూలపల్లి వాణి
జి. గంగయ్య
దాసరి జాన్
నాగుల శ్రీనివాస్ యాదవ్
డి. దేవాదాస్
కొలా జనార్ధన్
సమ్మి అప్పారావు
అమిరిశెట్టి శ్రీధర్
అయినవిల్లి వివిఎస్ నారాయణ
పుట్టపల్లి కచీర్ మేరీ హెల్డెన్
డా॥ పెద్దపల్లి అప్పారావు
డి. గోవర్ధన్

నేషనల్ కన్వీనర్: Sn డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS-vrs
Former Deputy Commissioner of Income Tax
జై భీమ్... జై పూలే... జై భారత్
RSVP : 9640134556

# ఉత్తమ జీవన విధానానికి 'భగవద్గీత' స్ఫూర్తినిస్తుంది

## శ్రీ కృష్ణ పరమాత్ముని ఊరేగింపు మహోత్సవంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఆధ్యాత్మిక మార్గనిర్దేశం ద్వారా సమాజాన్ని సన్మార్గంలో నడిపే శక్తి భగవద్గీతకు ఉందని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల ముగింపు సందర్భంగా బాల గోపాలుని ఊరేగింపు మహోత్సవం ఆంధ్రప్రభ కాలనీలో కన్నులపండువగా జరిగింది. ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు నిర్వహించిన గీతా పారాయణం, కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మనిషి పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు సమాజంలో ఆధ్యాత్మిక కోణంలో ఎలా జీవించాలో భగవద్గీత తెలియజేస్తుందన్నారు. చిన్న వయస్సులోనే భగవద్గీత శ్లోకాలను శాస్త్రబద్ధంగా పఠించడం, దానిలోని సందేశం అర్థం చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. ఆస్ట్రేలియా, బ్రిటన్ వంటి దేశాలలోనూ భగవద్గీత సాక్షిగా ఎంపీలు ప్రమాణ స్వీకారం చేయడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కనుక ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా రోజుకో పేజీ అయిన భగవద్గీత చదవాలని సూచించారు. ఉత్తమ జీవన విధానానికి భగవద్గీత స్ఫూర్తినిస్తుందని అన్నారు. భగవద్గీత శ్లోక పఠనం వల్ల భక్తులలో జ్ఞానం, శాంతి, దయ, సద్భావన కలుగుతాయన్నారు. మానవుని పరమార్థాన్ని గీతాసారం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. గీతాసారాన్ని జనబాహుళ్యంలోకి తీసుకెళ్లేందుకు టిటిడి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని మల్లాది విష్ణు తెలియజేశారు. ఇదే సందర్భంలో హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు ఉమ్మడి రమాదేవి వెంకట్రావు, అలంపూర్ విజయలక్ష్మి, కొంగితల లక్ష్మిపతి, నిర్వాహకులు కిరణ్, సత్యం, దుర్గారావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



## మరణించిన విలేఖరి సురేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అభినందనీయం

వేటపాలెం, ఆగష్టు 31 (ప్రజాపాలన ప్రతినిధి): ఇటీవల కరోనాతో మృతిచెందిన నవ్య కేబుల్ విలేఖరి ఇరవని సురేష్ భార్య విక్టోరియాకు నాయునిపల్లి (ప) మండల పరిషత్ ప్రాదమిక పాఠశాల ప్రధానోపాద్యాయుడు కొలకలూరి రవి బాబు 10వేల ఆర్థిక సహాయం అందించటం అభినందనీయమని వేటపాలెం విలేఖరుల సంఘం ప్రతినిధి వుగ్గిరాల వెంకట నరశింహారావు అన్నారు. మంగళవారం స్థానిక ఒ.ఆర్.యస్ పాఠశాలలో ప్రధానోపాద్యాయురాలు నిరుపమ అధ్యక్షతన జరిగిన రవిబాబు పదవి విరమణ కార్యక్రమంలో సురేష్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు నివాళులర్పించారు. అనంతరం పదవి విరమణ చేపట్టిన ప్రధానోపాద్యాయుడుని దుశ్శాలువలతో, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఆయన పదవి కాలంలో 30 అవార్డులు సాధించటం ఎంతో గర్వకారణమని అన్నారు. ఇవి విధినిర్వహణలో ప్రదర్శించిన నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు రాంబాబు, ఆనాల ఉదయ భాస్కర్, పాఠశాల పిఎంసి ఛైర్మన్ సదాశివరావు, తదితర సహ ప్రధానోపాధ్యాయులు, ఎపిటిఎఫ్ నాయకులు బొగ్గుల శ్రీనివాసరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైసీపీలో వన్ మ్యాన్ షో

విజయవాడ,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పూర్తిగా వన్ మ్యాన్ షో తో బండి లాక్కొస్తున్నారు. ఒక్క బటన్ నొక్కి వందల, వేలకోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సంక్షేమ పథకాల ఫలాలు వెళ్ళేలా వ్యవస్థను నిర్వహిస్తూ విపక్షానికే కాదు స్వపక్షానికి చుక్కలు చూపిస్తున్నారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా వ్యవస్థలో లోపాలు తెలియడంతో ఈ నగదు బదిలీ కార్యక్రమం చకచకా చేసుకుపోతున్నారు. ఇది ఆయన వరకు బాగానే ఉంది. అయితే ప్రచార పటాటోపాలతో తమ చేతుల మీద ఇలాంటి నగదు బదిలీ కార్యక్రమాలు జరిపించి ఉంటే వ్యక్తిగత ఇమేజ్ పెరిగే అవకాశం ఉంటుందని లోలోపల ఎంపీ, ఎమ్మెల్యేలు మధన పడుతున్నారు. కానీ జగన్ ఆ ఛాన్స్ ఇచ్చే ప్రశ్నే కనిపించడం లేదు. ఎందుకంటే అలా చేస్తే ఎన్నికల సమయంలో టికెట్లు ఇవ్వని నేతలు రెబల్స్ గా లేదా ప్రత్యర్థి పార్టీల్లో చేరి తలపోటు కావడం అధినేత జగన్ కు అస్సలు ఇష్టం లేదు. అందుకే ఏ చిన్న అవకాశం నేతలకు ఇవ్వదలుచుకోనట్లే వైసిపి బాస్ ఆలోచనగా కనిపిస్తుంది.ప్రస్తుతం ఏపీ లో ఎంపీ, ఎమ్మెల్యేలకు పెద్దగా పని ఉండటం లేదు. జగన్ పెట్టే వీడియో కాన్ఫరెన్స్ లు సైతం జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ ఆన్ లైన్ మీటింగ్స్ కు దగ్గరలో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యేలే హాజరు అవుతున్నారు. అందులో కూడా ఒక సెకను బాగున్నారా అన్నా, అక్కా అంటూ పలకరించే జగన్ నేరుగా లబ్ది దారులతో మాట్లాడేందుకు ఎక్కువ సమయం వెచ్చిస్తున్నారు. ప్రజాప్రతినిధులను తనతో మాట్లాడేందుకు ఆన్ లైన్ లో కూడా ఆయన అవకాశం ఇవ్వడం లేదు.అర్హత ఉండి ఎంపిక కానీ వారికి ప్రతీ పథకానికి తిరిగి దరఖాస్తు చేసుకునేందుకు గ్రామ సచివాలయాల ద్వారా వాలంటీర్ల ద్వారా అవకాశం ఉంటుంది. దాంతో ప్రజాప్రతినిధులు కానీ పార్టీ క్యాడర్ కి కానీ నేరుగా ఎలాంటి కనెక్షన్ లేకుండా పోయింది. సంక్షేమ పథకాలకే నిధులు అన్ని వెచ్చిస్తుంటే రోడ్లు, డ్రైన్ లు ఇతర మౌలిక సదుపాయాల అంశాల్లో స్థానిక నేతలే ప్రజలకు టార్గెట్ అవుతున్నారు. వీటికి నిధులు తేలేక ప్రజలు సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నా ఏమి చేయలేకపోతున్నారు నాయకులు. నెలకు నాలుగు ఐదు వర్చ్యువల్ మీటింగ్స్ తో సంక్షేమ పథకాలకు నిధులను ఇదే రీతిన తమ పార్టీ అధినేత జగన్ బటన్ నొక్కుకుంటూ పోతే తమకు ఎలాంటి గుర్తింపు భవిష్యత్తులో కూడా ఉండటం కష్టమేనని నేతలు వాపోతున్నా వారిగోడు జగన్ గుర్తించి పరిష్కారం చూపడం అయ్యే పనికాదన్నదే పొలిటికల్ వర్గాల్లో టాక్. దాంతో వీరంతా ఎంపి, ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగానే మిగిలిపోవడం ఖాయంగానే కనిపిస్తుంది.



## కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్రసింగ్ షేఖావత్ ను కలిసిన బొల్లినేని రామారావు

కావలి ఆగస్ట్ 31 ప్రజాపాలన ప్రతినిధి : కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజెంద్రసింగ్ షేఖావత్ ను ఉదయగిరి మాజి శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు నేతృత్వంలో మంగళవారం ఢిల్లీలో ప్రకాశం జిల్లా తెలుగదేశం పార్టీ శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులతో కలిసి వెలుగొండ ప్రాజెక్ట్ ను తక్షణమే అనుమతి పొందిన ప్రాజెక్ట్ గా కేంద్ర గెజిట్ లో చేర్పించాలని కేంద్ర మంత్రిని కోరడం జరిగింది. నెల్లూరు, ప్రకాశం జిల్లాల పరిస్థితిని జిల్లాల నైసర్గిక స్వరూపాన్ని వెలుగొండ ప్రాజెక్ట్ ప్రాధాన్యత ను తెలుగుదేశం పార్టీ నాయకులు సవివరంగ కేంద్రమంత్రికి వివరించారు.మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగదేశం పార్టీ పర్చూరు శాసనసభ్యుల ఏలూరు సాంబశివరావు,అద్దంకి గొట్టిపాటి రవికుమార్, కొండేపి డా. శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, దామచర్ల జనార్దన్ రావు, గూడూరు ఎరిక్సన్ బాబు బి ఎన్ విజయ్ కుమార్ ముత్తుముల అశోక్ రెడ్డి దామచర్ల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి, కొడుకుల ఆశలు

కాకినాడ, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: త ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయి ప్రతిపక్షానికి పరిమితం కావడంతో ఆ పార్టీకి చెందిన చాలామంది నేతలు అధికార వైసీపీలోకి జంప్ చేసిన విషయం తెలిసిందే. అలాగే పలువురు నేతలు పూర్తిగా సైలెంట్ అయ్యారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు దాటేసింది. ఇప్పటికే అధికార వైసీపీపై వ్యతిరేకత మొదలవుతోందన్న అంచనాల నేపథ్యంలో రెండేళ్లుగా పూర్తి సైలెంట్‌గా ఉన్న టీడీపీ నేతలు యాక్టివ్ అవుతున్నారు. అలాగే ఖాళీగా ఉన్న నియోజకవర్గాలకు చంద్రబాబు, ఇంచార్జ్‌లని పెట్టే పనిలో బిజీ బిజీగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇన్‌చార్జ్‌లు లేని, ఇన్‌చార్జ్‌లు యాక్టివ్‌గా లేని చోట్ల కొత్త ఇన్‌చార్జ్‌లను పెట్టే ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది.ఇదే సమయంలో కాకినాడ పార్లమెంట్ సీటు సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ వారసుడు నవీన్‌కు ఇవ్వొచ్చని తెలుస్తోంది. గత ఎన్నికల్లో కాకినాడ పార్లమెంట్ స్థానం నుంచి టీడీపీ తరుపున చలమలశెట్టి సునీల్ పోటీ చేసి స్వల్ప మెజారిటీ తేడాతో ఓడిపోయారు. ఓడిపోయాక సునీల్ వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కాకినాడ పార్లమెంట్ స్థానంలో టీడీపీకి నాయకుడు లేరు. అయితే కాకినాడ పార్లమెంటరీ జిల్లా టీడీపీ అధ్యక్షుడుగా నవీన్ పనిచేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో యాక్టివ్‌గా ఉంటూ, ఏడు అసెంబ్లీ స్థానాల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో తుని, ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ రూరల్, పెద్దాపురం, జగ్గంపేట, కాకినాడ సిటీ నియోజకవర్గాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో పెద్దాపురం మినహా మిగిలిన అన్నీ స్థానాల్లో టీడీపీ ఓడిపోయింది. అయితే ఇప్పుడు ఆ స్థానాల్లో ఇంచార్జ్‌లతో కలిసి నవీన్, పార్టీని వైసీపీకి ధీటుగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే రెండు, మూడు చోట్ల టీడీపీ పరిస్థితి మెరుగైనట్లు తెలుస్తోంది. జగ్గంపేట, ప్రత్తిపాడు, కాకినాడ సిటీ లాంటి నియోజకవర్గాల్లో రెండేళ్లలోనే మార్పు కనిపిస్తోంది. జ్యోతుల ఫ్యామిలీ సొంత నియోజకవర్గం జగ్గంపేట కూడా కాకినాడ పార్లమెంట్ పరిధిలోనే ఉంది. ఇక వచ్చే ఎన్నికల్లో నవీన్ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగడం ఖాయంగా కనిపిస్తోంది. జిల్లా రాజకీయాల్లో నవీన్ ఎంపీ బరిలోనే ఉంటారని ఓ ప్రచారం అయితే జరుగుతోంది. చంద్రబాబు సైతం నవీన్‌ను ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని సంకేతాలు ఇచ్చినట్టు కూడా టీడీపీ నేతలే చెపుతున్నారు. అయితే జగ్గంపేట బరిలో నెహ్రూ ఉంటే.. కాకినాడ నుంచి నవీన్ ఉంటారు. జగ్గంపేటను వదులుకునేందుకు వీరు సిద్ధంగా లేనట్టు టాక్ ? మరి బాబు ఈ తండ్రి కొడుకులకు రెండు సీట్లు ఇస్తారా ? అన్నది కూడా చూడాలి

## వారసుడి కోసం రఘునాధుడు యత్నాలు

అనంతపురం, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: పల్లె రఘునాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు. దశాబ్దాల కాలం నుంచి టీడీపీలో కీలకంగా పని చేస్తున్న పల్లె?1999 ఎన్నికల్లో తొలిసారి టీడీపీ తరుపున అనంతపురం జిల్లాలోని నల్లమడ నుంచి ( రద్దయ్యింది) ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా పనిచేశారు. ఇక 2009, 2014 ఎన్నికల్లో పుట్టపర్తి నుంచి వరుసగా ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో చంద్రబాబు క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. అయితే మధ్యలో రాజకీయ సమీకరణాల నేపథ్యంలో పల్లె రఘునాథ్ రెడ్డి పదవి పోయింది. ఆ తర్వాత బాబు ఆయనకు విప్ పదవి ఇచ్చి గౌరవించారు.ఇక 2019 ఎన్నికల్లో పల్లె పుట్టపర్తి నుంచి పోటీ చేసి పల్లె రఘునాథ్ రెడ్డి ఓటమి పాలయ్యారు. పల్లె ఓటమి ఒక ఎత్తు అయితే ఆయన చరిత్రలోనే లేనంత ఘోరంగా ఓడిపోయారు. ఓడిపోయాక పల్లె అంత దూకుడుగా రాజకీయాలు చేస్తున్నట్లు కనిపించడం లేదు. వయసు మీద పడటంతో యాక్టివ్‌గా తిరగడం లేదు. ఆయన భార్య ఆకస్మిక మరణం తర్వాత పల్లె రఘునాథ్ రెడ్డి రాజకీయాలపై అంత ఆసక్తిగా ఉన్నట్టు లేరు. ఈ గ్యాప్‌లోనే అదే జిల్లాకు చెందిన కొందరు టీడీపీ నేతలు పుట్టపర్తిపై కన్నేసేందుకు కొత్త రాజకీయం చేస్తూ వచ్చారు.అయితే పల్లె రఘునాథ్ రెడ్డి వీటిన్నింటికి తన వారసుడితో చెక్ పెట్టేస్తున్నారు. పల్లె వారసుడు కృష్ణకిషోర్ రెడ్డి నియోజకవర్గంలో పార్టీ తరుపున యాక్టివ్‌గా పనిచేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో పుట్టపర్తి బరిలో తనయుడుని నిలబెట్టాలని పల్లె రఘునాథ్ రెడ్డి గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిపై పార్టీ కేడర్లోనే అసంతృప్తి ఉంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పుట్టపర్తిలో టీడీపీ, వైసీపీకి గట్టి పోటీనే ఇచ్చింది. అటు మున్సిపాలిటీలో కూడా వైసీపీకి పోటీ ఇచ్చింది.రెండేళ్లలోనే వైసీపీ ఎమ్మెల్యే మీద వ్యతిరేకత పెరగడం పల్లె రఘునాథ్ రెడ్డి ఫ్యామిలీకి కలిసిరానుంది. ఇటు టీడీపీ కేడర్‌తో పాటు లోకేష్ సైతం అక్కడ టీడీపీని స్ట్రాంగ్ చేయాలంటే కృష్ణకిషోర్ అయితేనే కరెక్ట్ అని భావిస్తున్నారు. పల్లె సైతం వచ్చే ఎన్నికల్లో తాను సైడ్ అయ్యి, తనయుడుకు టికెట్ ఇప్పించుకోవాలని పల్లె చూస్తున్నారు. ఇప్పటికే టీడీపీలో వారసుల హంగామా ఎక్కువుగా ఉన్న నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో పల్లె వారసుడి ఎంట్రీకి పెద్దగా అడ్డంకులు లేకపోవచ్చు..!

# మోదుగుల ఆశలకు మళ్లీ బ్రేక్ తప్పదా..?

గుంటూరు,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: సీనియర్ నాయకుడు.. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి.. తనదైన శైలిలో రాజకీయం చేస్తున్నారని అంటున్నారు వైసీపీలో సీనియర్లు. 2009 నుంచి 2019 ఎన్నికల ముందు వరకు ఆయన టీడీపీలో ఉన్నారు. అయితే గత ఎన్నికలకు ముందు టీడీపీ అధినేత చంద్రబాబును పరోక్షంగా టార్గెట్ చేసిన ఆయన రెడ్డి రాజ్యం వస్తే.. తప్ప రెడ్లకు స్వేచ్ఛ లేదంటూ.. కామెంట్లు చేశారు. ఈ క్రమంలోనే వైసీపీ పంచన చేరారు. 2009 ఎన్నికల వేళ ఆయన ప్రజారాజ్యం నుంచి టీడీపీలోకి జంప్ చేశారు. ఆ ఎన్నికలలో గుంటూరు జిల్లా నరసారావుపేట పార్లమెంటు నియోజకవర్గం నుంచి విజయం దక్కించుకున్నారు.అయితే.. 2014 నాటికి రాయపాటి కోసం సీటు త్యాగం చేసి గుంటూరు వెస్ట్ నుంచి పోటీ చేసి మోదుగుల వేణుగోపాల్ రెడ్డి విజయం దక్కించుకున్నా రు. ఈ క్రమంలోనే ఆయన చంద్రబాబు మంత్రివర్గంలో బెర్త్‌ను ఆశించారు. అయితే.. బాబు ఆయనకు అవకాశం ఇవ్వలేక పోయారు. గతంలో తాను విజయందక్కించుకున్న గుంటూరు దీనికి పలు ఈక్వేషన్లు కూడా ఉన్నాయి. కానీ, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాత్రం స్వపక్షంలోనే విపక్షం మాదిరిగా మారిపోయారు. అప్పటి టీడీపీ ప్రభుత్వంపై బహిరంగవేదికలపైనే విమర్శలు చేశారు. ఈ క్రమంలోనే ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. ఈ క్రమంలో పట్టుబట్టి గుంటూరు పార్లమెంటు సీటు తెచ్చుకున్నారు. టీడీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ గల్లా జయదేవ్‌ను ఓడిస్తానని.. శపథాలు కూడా చేసి మరీ ఓడిపోయారు.ఇక, అప్పటి నుంచి మోదుగుల వేణుగోపాల్ రెడ్డి సైలెంట్‌గా ఉంటున్నారు. అడపాదడపా.. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నా.. పెద్దగా నిన్న మొన్నటి వరకు ఆయన ఊపు చూపించలేక పోయారు. ఈ క్రమంలోనే ఆయన ఎమ్మెల్సీ కోరుకుంటున్నా రనే ప్రచారం తెరమీదికి వచ్చింది. జగన్ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మొర వినలేదు. అయితే.. ఇప్పుడు అనూహ్యంగా మోదుగుల తన నిర్ణయాన్ని మార్చు కున్నట్టు వైసీపీలోనే చర్చ సాగుతోంది. వెస్ట్‌పై కన్నేశారట.వాస్తవానికి గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి టీడీపీ టికెట్‌పై గెలిచిన మద్దాలి గిరిధర్.. అనంతర కాలంలో వైసీపీకి జైకొట్టిన విషయం తెలిసిందే. అయితే.. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ నుంచి తాను పోటీ చేస్తానని.. తన అనుచరులతో ప్రచారం చేయిస్తున్నారు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి. అదే సమయంలో గిరికి చాపకింద నీరులా.. కీలక నేతలతో మోదుగుల వేణుగోపాల్ రెడ్డి టచ్‌లో ఉంటున్నారని సమాచారం. నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డితోను, ముఖ్యమంత్రి జగన్‌తోనూ సయోధ్యతో ముందుకుసాగుతున్నారట. పైగా మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి ఇద్దరూ కూడా మోదుగులకు బావమరుదులే..! దీంతో ఇప్పుడు ఎమ్మెల్సీ అడిగినా రాదని.. వెస్ట్ సీటే టార్గెట్‌గా మోదుగుల వేణుగోపాల్ రెడ్డి కొత్త రాజకీయం ప్రారంభించారట. ఇక గిరి కూడా అంత వాయిస్ ఉన్న నేత కాకపోవడంతో పాటు పార్టీ



మారడంతో వైసీపీలో ఇమడలేకపోతున్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో తమ నాయకుడికే ఈ సీటు దక్కుతుందని.. మోదుగుల వేణుగోపాల్ రెడ్డి వర్గం ప్రచారం చేస్తుండడం గమనార్హం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## బంటుమిల్లి లో ఉచితంగా 104 వైద్య సేవలు



బంటుమిల్లి, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా వైద్యాధికారి సుహాసిని ఆదేశాల మేరకు గ్రామాల్లో నెలనెల జరిగే క్యాంపులో భాగంగా బంటుమిల్లి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద 104 వైద్య సేవలు క్యాంపు నిర్వహించారు వైద్యాధికారి శ్రీకాంత్ 40 మంది రోగులను పరీక్షించే ప్రభుత్వం అందిస్తున్న మందులను ఉచితంగా అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల జరిగే ఈ 104 వైద్య సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు థర్డ్ వి పట్ల పట్ల అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని మాస్కో ధరించాలన భౌతిక దూరం పాటించాలని అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దు ఆయన అన్నారు ప్రజలు ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో లో ఏ ఎన్ ఎం ప్రశాంతి విక్టోరియా రత్నకుమారి విజయ్ మస్తాను తదితరులు పాల్గొన్నారు

## ఆనందయ్య ఆయుర్వేద మందును పంపిణీ చేసిన వేంకటేశ్వర రెడ్డి



నరసరావుపేట, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలోని నూతన సచివాలయ భవనంలో మంగళవారం ఉదయం ఆనందయ్య ఆయుర్వేద మందును గ్రామపంచాయతీ లోని మొత్తం 1760 కుటుంబాలకు అందజేశారు. 7000 మంది ప్రజానికానికి సరిపడ పాదయాత్ర వెంకటేశ్వర రెడ్డి సహకారంతో ఉచిత పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కరోనా వైరస్ మూలంగా ఎంతోమంది ఆర్థిక మానసిక శారీరకంగా ఇబ్బందులు పడ్డారని అన్నారు ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్త చర్యగా ఈ ఆయుర్వేద మందులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కుందా చిన్న, ఉప సర్పంచి తేళ్ల శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామశీత, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు సబ్బితి సుధాకరబాబు, ఎన్ తామస్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఒకటి నుంచి ఇంటి వద్దకే కార్గో సేవలు



నరసరావుపేట,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: ఆర్టీసీ సంస్థ నడపబడుతున్న కార్గో సేవలను సెప్టెంబరు 1 నుంచి మరింత విస్తృతం చేస్తున్నట్లు నరసరావుపేట డిపో మేనేజర్ యస్ కె .అబ్దుల్ సలామ్ తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లో, ముఖ్య నగరాలైన విజయవాడ, రాజమహేంద్రవరం, తిరుపతిలలో డోర్ డెలివరీ సౌకర్యం కల్పిస్తుందన్నారు. కిలో బరువు గల పార్శిల్ కు రూ.15లు, కిలో నుంచి 6 కిలోల బరువు వరకు రూ.20, 6 నుంచి 10 కిలోల బరువు వరకు రూ.30 వసూళ్లు చేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జయంతి వేడుకలు



ఒంగోలు ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: ప్రకాశం జిల్లా ఒంగోలు నగరం లో శ్రావణ మాసం లో వచ్చే శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు కృష్ణ మందిరాల్లో ఘనంగా జరిగాయి. కేశవస్వామి పేటలో, ప్రసన్న చెన్నకేశవస్వామి వారి స్వామి వారి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకము స్వామి కి, విశేష అలంకరణ చేశారు. ఒంగోలు శ్రీ గిరి లోవెంకటేశ్వర స్వామి వారి ఆలయం లో గోపూజ, శ్రీవారి కి విశేష పూజలు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 18 రకాల ప్రసాదాల నివేదన తో, శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు ను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఒంగోలు సీతారాంపురం లోని శ్రీ వాసవి విద్యానిధి గృహములో విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యం లో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను తూనుగుంట మల్లికార్జున రావు వారి బొమ్మి శెట్టి కిషోర్, శిద్ధ సూర్యప్రకాశరావు. విశ్వహిందూ పరిషత్ వ్యవస్థాపక దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఒంగోలు హరిహర అయ్యప్ప స్వామి క్షేత్రం, రామాలయం వీధి లోని శ్రీకృష్ణ మందిరం లో స్వామివారి కి పంచామృత అభిషేకం, విశేషాలంకరణ చేశారు. ఒంగోలు మస్తాన్ దర్గా సెంటర్ శ్రీ కృష్ణ మందిరం లో విశేష పూజలు నిర్వహించారు. గోశాల లో కృష్ణ మందిరాల్లో స్వామి వారి మూల విరాట్ కి సుగంధ పరిమళ ద్రవ్యాలతో పంచామృతాలతో శ్రీసూక్తం తో అభిషేకము, నిర్వహించారు. అనంతరం అర్చక స్వాములు, సుబ్రహ్మణ్యం, రాముశర్మ, స్వామివారి ని చక్కగా అలంకరించారు. ఈ పూజా కార్యక్రమం లో పాల్గొన్న మహిళా భక్తులు సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. అనంతరం అర్చక స్వాములు భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చి, వారి కి వేద ఆశీర్వచనం చేశారు. కొవిడ్ నిబంధనల ప్రకారం ఈ పండుగను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.

# ఎస్ ఎస్ ట్యాంక్ సర్పంచు పరిధిలోకి ఇవ్వాలి: టీడీపీ



గోనెగండ్ల,ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రమైనా గోనెగండ్ల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్(ఎస్ ఎస్ ట్యాంక్)ను సర్పంచు పరిధిలోకి వచ్చేలా అధికారులు చొరవ చూపాలని తెలుగు యువత మండల అధ్యక్షుడు రంగస్వామినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనెగండ్ల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వైసీపీ నాయకుడి కబంధ హస్థల్లో ఉందని దీని కారణంగా నీటి సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. ఎప్పుడూ లేని విధంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ యొక్క మోటార్లు పదే పదే చెడిపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గోనెగండ్లలో దశమికి నీటి సమస్యను సృష్టించి ఆ నెపం సర్పంచుపై వేయాలని కుట్ర జరుగుతోందని అనుమానం కలుగుతుందని అన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్(ఎస్ ఎస్ ట్యాంక్)వైసీపీ నాయకుల పర్యవేక్షణలో ఉన్నంత వరకు నీటి సమస్య తీవ్రంగానే వుంటుందని అన్నారు. ఇది సర్పంచు పరిధిలోకి వస్తే నీటి సమస్య తీరుతుందని ప్రజల యొక్క అభిప్రాయం అని అన్నారు. ట్యాంక్ పర్యవేక్షణ కూడా రాత్రి వేళల్లో కరువైందని అన్నారు. ట్యాంక్ దగ్గర వాచ్ మెన్లు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని అన్నారు. ఇలాగే గత వారం క్రితం కింది రోజుల్లో బక్రీద్ సందర్భంగా నీటి సమస్యను ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు. ప్రజలకు నీటి సమస్య తీవ్రతరం అయితే పట్టించుకోవాల్సిన అధికారులు కనీసం పట్టుపట్టనట్లు వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. ప్రజా సమస్యలు అధికారులకు పట్టవా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గుత్తేదారున్ని తప్పించి సర్పంచు పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో నీటి సమస్య తలెత్తేతే దానికి అధికారులు,గుత్తేదారుడు బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ప్రజలకు నీటి సమస్య తలెత్తితే ఈ సారి గుత్తేదారుడు, అధికారులపై సర్పంచు గారి ఆధ్వర్యంలో కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## దిశ చట్టం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలను మోసం చేస్తుంది

### నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ అరవింద బాబు



నరసరావుపేట, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: దిశ చట్టం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మహిళను మోసం చేస్తుందని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద బాబు విమర్శించారు. మంగళవారం నరసరావుపేటలోని గడియార స్తంభం సెంటర్?లో టీడీపీ నేతల ఆందోళన నిర్వహించారు. రమ్య హత్య కేసు నిందితుడిని శిక్షించకపోవడం పై టీడీపీ నిరసన తెలిపారు. 21 రోజుల్లో నిందితులను శిక్షించాలని టీడీపీ డిమాండ్ చేసింది. అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించిన తెలుగు యువత,తెలుగు మహిళలు,టీ ఎన్ ఎస్ ఎఫ్. ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ దిశ చట్టం తో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు దిశ చట్టం అమలు చేసే విధానం నిందితులకు శిక్ష పడే లాగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షులు వెన్న బాల కోటిరెడ్డి,పెద్దరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ ఇండ్లమూరి రామారావు,తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మనుకొండ జాహ్నవి, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ్ శ్రీ,పార్లమెంట్ టీ ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు కురపాటి హనుమంతరావు,పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగయ్య,మక్కెన ఆంజనేయులు,పట్టణ టీడీపీ నేతలు కదం నగజ్యోతి, షేక్ బడే బాబు,శాఖమూరి మారుతి,జాగర్లమూడి హనుమంతరావు,షేక్ నాగుర్,అల్లూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై గేదెవల్లనే ఐదుగురు మృతి: ఒంగోలు జిల్లా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ అధ్యక్షుడు బొద్దులూరి




గుంటూరు, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా జరిగే రోడ్డు ప్రమాదాలలో మూడు శాతం రోడ్డు ప్రమాదం మరణాలు యానిమల్స్ వల్లనే అని భారత ప్రభుత్వం మినిస్టరీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ తమ వార్షిక నివేదిక లో పేర్కొన్నారు. 31.8.2021న వార్త దినపత్రికలో వచ్చిన రోడ్డు ప్రమాదం అంశం ప్రకాశం జిల్లా ఒంగోలు కర్నూలు జాతీయ రహదారిపై గేదె చనిపోయి పడటం మూలం గా వాహనదారుడికి కనిపించక పోవడంతో గేదెను ఢీ కొని ప్రక్కనే ఉన్న ట్రిప్పర్ ని వేగంగా ఢీ కొనడం తో ఐదుగురు మృతి చెందగా మరో పదిమంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఇటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసేందుకు జాతీయ రహదారి వెంట ఉండే గ్రామాల్లో ప్రజలకు యన్. జి. ఓ సంస్థలద్వారానే రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి అని రోడ్డు సేఫ్టీ యన్. జి ఓ సంస్థ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు బొద్దులూరి ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదం లోమరణించిన వారికి శ్రదంజలి తెలిపి గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు. ఒంగోలు పార్లమెంటు కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రాంతీయ రోడ్డు సేఫ్టీ యన్ .జి. ఓ సంస్థ ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి దృష్టికి ఈ అంశం తీసుకువెళ్లి రాబోయే రోజుల్లో ఇటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని కోరతాము అని అన్నారు.

## మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా కబీర్, ఫాతిమా, నాగజ్యోతి ఎన్నిక



చీరాల(ఒంగోలు) ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల మున్సిపాలిటీలో ముగ్గురు కోఆప్షన్ సభ్యుల ఎన్నిక మంగళవారం ప్రశాంతంగా జరిగింది. ముగ్గురు సభ్యులూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మూడుపోస్టులకు పదమూడుమంది పోటీపడగా, ముగ్గురిని చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం ఎంపిక చేశారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ హుమాయూన్ కబీర్, మాజీ కౌన్సిలర్ కోడూరి నాగజ్యోతి, ముస్లిం మైనారిటీ మహిళ షేక్ ఫాతిమాలకి ఈ పదవులు దక్కాయి. ముస్లిం మైనారిటీ వర్గాలకు రెండు పదవులు, స్పెషల్ నాలెడ్జి(మాజీ కౌన్సిలర్ల) కేటగిరీలో ఒక పదవిని కోఆప్షన్ సభ్యులను ఇస్తారు. ముస్లింల క్యాటగిరీలో, మైనారిటీవర్గానికి చెందిన హుమయూన్ కబీర్, ఫాతిమాలు ఎన్నిక అవగా,మాజీ కౌన్సిలర్ల నుండి కోడూరి నాగజ్యోతిని ఎన్నుకున్నారు. అనంతరం అజెండాలో ఉన్న ఇరవై ఐదు అంశాలను, ఏకగ్రీవంగా ఆమోదిస్తూ సమావేశాన్ని ముగించారు. మాజీ కౌన్సిలర్ల క్యాటగిరీలో నాగజ్యోతి పదవులు పొందారు. మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు అనారోగ్యంతో సమావేశానికిరాలేకపోవడంతో, వైస్ చైర్మన్ రామసుబ్బులు అధ్యక్షత వహించారు. మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.

## OBCC మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ హనీ జాన్సన్ అక్రమ అరెస్టును ఖండించిన యేసుక్రీస్తు సంఘ సభ్యులు




నరసరావుపేట, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: .గుంరవాయంపాలెం, ములకలూరు, నరసరావుపేట మండలం, గుంటూరు జిల్లా. హనీ జాన్సన్ ని విడుదల చేయాలనీ కోరుతూ యేసుక్రీస్తు సంఘ సభ్యులు,యేసుక్రీస్తు సంఘము ములకలూరు గ్రామం నందు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఆ ర్యాలీ లో యేసుక్రీస్తు సంఘ కాపరి బ్రదర్ సిహెచ్. రవి, లూకా , ఆరోను , మరియు యేసుక్రీస్తు సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సంఘ కాపరిఅయిన బ్రదర్ %ఎష్ట్ర%.రవి మాట్లాడుతూ భిన్నత్వములో ఏకత్వం గల మన భారత దేశంలో ఈ విధముగా క్రైస్తవులు పై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయము. అలాగే మన జాతీయ జెండాలో తెలుపుకు చిహ్నం అయినటువంటి క్రైస్తవుల పై ఎన్నో దాడులు జరుగుతున్నాయని, వాటిని ప్రభుత్వం గుర్తించకుండా క్రైస్తవుల పై ఇలాంటి అక్రమ కేసులను ప్రోత్సహస్తుందని, మాట్లాడుతూ హనీ జాన్సన్ని విడుదల చేయాలనీ తెలంగాణ ప్రభుత్వన్ని కోరడం జరిగింది.

## ఆర్టీసీ బస్టాండ్ లో వ్యాక్సినేషన్ క్యాంప్ విజయవంతం



నరసరావుపేట. ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట ఆర్టీసీ డిపోలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సిటిఎం వై రాజశేఖర్, నరసరావుపేట ఆర్డిఓ శేషి రెడ్డి , మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి హాజరయ్యారు . ఉదయం 9:00 నుండి రాజ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులు, డ్రైవర్లు, ప్రయాణికులు, బస్ స్టాండింగ్ దరిదాపు ఉన్న ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వ్యాక్సినేషన్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో లో డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు నరసరావుపేట డిపో మేనేజర్ అబ్దుల్ కలాం కృతజ్ఞతలు తెలిపారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 01, సెప్టెంబరు 2021

# బీసీ జనగణనపై బీజేపీకి సంశయమేల?

విశ్వనిర్మాణంలో గణితసూత్రాలు ఉన్నాయి. మానవజీవితంలో ప్రతి అంశమూ కొన్ని లెక్కల మీదే ఆధారపడి ఉంటుంది. సైన్స్ మొత్తం డేటా ప్రాతిపదికనే నడుస్తుంది. మెడిసిన్‌లో దీన్నే ఎవిడెన్స్ బేస్డ్ మెడిసిన్ అంటారు అడవులు 23 శాతం, నీళ్లు ఇంత శాతం, భూమి ఇంత శాతం, వాతావరణంలో తేమ ఇంత శాతం, చివరకు రైతు పండించిన పంట అమ్మేటప్పుడు కూడా తేమ శాతం ఇంత అని మనం లెక్కలు కడతాం. కరోనా మహమ్మారి వచ్చిన తర్వాత రోజువారీ కేసుల లెక్కలు తీస్తున్నారు. కరోనా తగ్గిందా లేదా అని చెప్పటానికి కూడా లెక్కలే అవసరం. అంటే ప్రతి అంశానికి లెక్కలే ప్రామాణికం. ఎత్తు, బరువు, జనాభా పెరుగుదల, ఉష్ణోగ్రత, వర్షపాతం, చివరకు దేవుడి చుట్టూ చేసే ప్రదక్షణకు కానీ, చేసే జపానికి కానీ లెక్కలే మూలం. అంటే ఈ సృష్టి మొత్తం లెక్కలమయం. రోజు మనం వేసుకునే షర్ట్, చెప్పులు లేదా సేవించే మధు పానీయం... ఇలా ప్రతిదీ, చివరకు మరణించిన తర్వాత అవసరం అయ్యే ఆరు అడుగుల జాగాకు కూడా ఒక లెక్క ఉంది. మరి ప్లానింగ్‌కు అవసరమయ్యే ప్రాతిపదిక లెక్కల గురించి ప్రభుత్వాలకు లెక్కలేనితనం ఎందుకో? ఇది ఒక యక్షప్రశ్న. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి సేకరించే జనాభా లెక్కలు కేవలం దేశంలో ప్రజలు ఎంతమంది ఉన్నారు అని లెక్కించడానికే కాదు. వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులు, ఆరోగ్య సమాచారం, ఆస్తిపాస్తులు, డెమోగ్రఫీ, వృత్తులు, వారు ఖర్చు పెట్టే విధానం... ఇలా ఎన్నో అంశాలు దాంట్లో ఉంటాయి. అలానే పరిపాలన, విధాన నిర్ణయాలు తీసుకోవడం, నియోజకవర్గాల ఏర్పాటు, సామాజిక పరిశోధన, పరిశ్రమల స్థాపన... ఇలా పరిపాలనలోని ప్రతి అంశంలోనూ జనాభా లెక్కలు కీలకమని అందరికీ తెలుసు. జనాభా లెక్కలతో బాటు వ్యక్తుల వయస్సు, జెండర్, రోగాలు, ఆర్థిక స్థితిగతులు, వృత్తులు, ఇండ్లు, కరెంటు, టీవీలు, బైకులు, కార్లు, గొర్లు , బర్లు, కుక్కలు, జంతువులూ, పులులు, సింహాలు, మరుగు దొడ్లు, చెట్లు, పుట్టలు... ఇలా ప్రతి అంశాన్ని లెక్కిస్తారు. అలానే మనుషులలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శ్రేణులను వారి కులాలవారీగా లెక్కిస్తారు, ఒక్క బీసీలను తప్ప! బీసీలు అంటే ఎందుకు ఇంత వివక్ష? స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వారి పట్ల దేశవ్యాప్తంగా పాలకవర్గాలు ఒక వివక్షా ధోరణితో వ్యవహరించాయి. ఆర్థికవ్యవస్థకు బీసీలు వెన్నెముక లాంటి వారు. వీరిలో అత్యధికులు ఉత్పత్తి, సేవారంగాలలో ఉండడంతోపాటు సూక్ష్మ, చిన్న, సన్న పరిశ్రమలు నడిపేవారు. అయితే బీసీల బలమే వారి పాలిట శాపంగా మారింది. అంబేడ్కర్ మంత్రిపదవి నుంచి రాజీనామా చేయడానికి కారణం కూడా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ నిరాకరించడమే. నెహ్రూ నియమించిన కాలేల్కర్ బీసీకమిషన్ కూడా వారికి ద్రోహం చేసింది. బీసీల జనాభాను, సామాజిక, ఆర్థిక అంశాల గణాంకాలను లెక్కించకపోవడానికి ప్రధానకారణం రాజకీయ కుట్ర. దేశాన్ని అత్యధిక సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ రాజకీయ విజయసూత్రం ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ వర్గాలను ఓటుబ్యాంకుగా చేసుకోవడమే. ఆయా రాష్ట్రాలలో ఉన్న ఫ్యూడల్‌వర్గాల వారే పాలకులు. వీరి దృష్టిలో బీసీలు కేవలం బిత్తరకులాలు. అందుకే తమ ఓటు బ్యాంకు వర్గాలకు వివిధ కంటితుడుపు పథకాలు ప్రవేశపెట్టి, బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా బలహీనపరిచే ప్రయత్నాలు చేశారు, చేస్తూనే ఉన్నారు. అందుకే వారి జనగణన ఇంతవరకు చేబట్టలేదు. దాని ఫలితమే మండల్ పాలిటిక్స్ ప్రజ్వరిల్లడం.

ఇక కమ్యూనిస్టు పార్టీలు కూడా క్యాస్ట్ కాదు క్లాస్ అనే ముసుగులో, బహుజన వర్గాలను పవర్‌కు దూరం ఉంచడంలో విజయం సాధించాయి. ఉదాహరణకు, బెంగాల్‌ను ముప్పై ఏండ్లు పాలించిన కమ్యూనిస్టుల పాలనలో బహుజనుల (దళితుల, బిసి)ల ఉనికి నామమాత్రమే. కేరళలో కూడా దాదాపు 40 ఏళ్లు కమ్యూనిస్టు నాయకత్వం ఫ్యూడల్ కులాల చేతుల్లోనే ఉంది. కమ్యూనిస్టులకు ప్రధాన ఓటు బ్యాంకు అయినా బహుజన నాయకులను ఎప్పుడూ ముఖ్యమంత్రిని చేయలేదు. తప్పని పరిస్థితులలో మాత్రమే బహుజనులయిన అచ్యుతానంద్, పినరాయి విజయన్‌లను ముఖ్యమంత్రులను చేశారు. దేశానికి సిద్ధాంతబలం ఇవ్వవలసిన కమ్యూనిస్టు పార్టీలు బహుజనులను దూరం పెట్టి కనుమరుగయ్యారు. ఇప్పటివరకు వారు ఓబీసీ జనగణన చేయాలని అడగలేదు. బీజేపీ ఎదుగుదల కేవలం బీసీల ఓటుబ్యాంకు మీద మాత్రమే ఆధారపడి ఉంది. 2014, 2019 ఎన్నికలలో బీజేపీ అనూహ్య విజయానికి కారణం నరేంద్ర మోదీని బీసీగా ప్రచారం చేయడం. దాదాపు 47శాతం బీసీలు బీజేపీని ఆదరించారు. అలానే 2017 అసెంబ్లీ ఎన్నికలలో యూపీలో 312 సీట్లు రావడానికి, బిహార్‌లో గెలవటానికి ప్రధాన కారణం బీసీలు, బీసీ ఆధారిత చిన్నపార్టీలు మాత్రమే. బీజేపీ రాజకీయ సిద్ధాంతం అయిన హిందూత్వను మోస్తున్నది కూడా కేవలం హిందూ బీసీలు మాత్రమే. పాలకకులాలు ఏ రాష్ట్రంలో అయినా అన్ని పార్టీలలో ఉంటాయి. అంతేకాదు కేవలం బీసీల ఓటుబ్యాంకు ద్వారానే అవి అధికారంలోకి రావడం జరుగుతోంది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాకే జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగహోదా ఇచ్చారు (నాలుగు సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత). ఈ మధ్య మంత్రివర్గంలో గౌరవప్రదమైన సంఖ్యలో బీసీలకు స్థానం కల్పించారు. కానీ ఆర్థిక సుస్థిరతకు అవసరం అయ్యే బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయడం కానీ, జనాభాకు అనుగుణంగా బడ్జెట్‌ను కేటాయించడం కానీ చేయకుండా తాత్సారం చేస్తున్నారు. బీజేపీ 2010లో బీసీల జనగణనను డిమాండ్ చేసింది, 2018 లో అప్పటి హోంమంత్రి పార్లమెంటులో బీసీల జనాభాను లెక్కిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఆ పార్టీకి తత్తరపాటు ఎందుకో ఆలోచించాలి. కమండలాన్ని మోస్తున్నదే మండల్‌శ్రేణులు అనే వాస్తవాన్ని ఆ పార్టీ సిద్ధాంత కర్తలు సదా గుర్తుంచుకోవాలి. బహుజనులు బలంగా ఉంటేనే భారతీయత సుదృఢమవుతుందని, ఓబీసీ ఆర్థిక, సామాజిక గణాంకాలు సమున్నత భారత నిర్మాణానికి దోహదపడతాయని మరవొద్దు. బీసీ జనాభా గణన చాలా అవసరం. బీసీ గణాంకాలు కేంద్రప్రభుత్వం దగ్గర ఉన్నా వాటిని గుప్తంగా ఉంచుతున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రాష్ట్రంలోని బీసీల సంఖ్య 52 శాతం అని వెల్లడించారు. సెన్సస్ ఆఫ్ ఇండియా ద్వారా ఈ గణన చేపట్టినప్పుడే వాటికి చట్టబద్ధత ఉంటుంది. న్యాయస్థానాలు వాటిని మాత్రమే అంగీకరిస్తాయి. అందువల్లే అందరూ ఓబీసీ జనాభా లెక్కలు అడుగుతున్నారు. వివిధ అంశాల మీద ఓబీసీలు కోర్టు తలుపు తట్టినప్పుడు జనాభా లెక్కలు లేవని కొట్టివేస్తున్నారు. వివిధ పథకాలను జనాభాకు అనుగుణంగా లేదా పేదరికం ప్రాతిపదికగా రూపొందించాలన్నా లేదా నిధులు కేటాయించాలన్నా జనాభా లెక్కలు లేవని వివక్ష చూపుతున్నారు. ఓబీసీల ఆర్థిక, సామాజిక ప్రగతికి అవసరం అయ్యే ప్రణాళికలు వారి గురించిన లెక్కలు లేకపోవడం వల్ల మరుగున పడిపోతున్నాయి. వివిధ పార్టీలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీ జనాభా గణనను డిమాండ్ చేస్తున్నాయి. పాలకపక్షంగా మారినప్పుడు మాత్రం దీనిపై మౌనం వహిస్తున్నాయి. అదేమంటే బీసీ జనాభా గణన వల్ల, కులవ్యవస్థ ఇంకా బలపడుతుందనే కుంటి సాకు చెబుతున్నాయి. నిజానికి కులవ్యవస్థ నిర్మూలన అనేది ఆర్థిక, విద్యా, రాజకీయ పరంగా సమతుల్యం సాధించినప్పుడే అది సాధ్యం. 75 సంవత్సరాల స్వతంత్ర భారత్‌లో ఇప్పటివరకు కులతత్వ నిర్మూలనకు చిత్తశుద్ధితో ఎలాంటి ప్రయత్నమూ జరగలేదు. అది జరగాలంటే బీసీలతో పాటు అన్ని కులాలలో, ముఖ్యంగా అగ్రకులాలలో పేదల లెక్కలు కూడా అవసరం. బీసీల సంఖ్యను అధికారికంగా ప్రకటిస్తే, వారికి చెందవలసిన వాటా వారికి ఇవ్వవలసి వస్తుందని రాజకీయ పార్టీలు వెనుకాడుతున్నాయి. జనాభా వివరాలు లేవనే కారణంతో ఓబీసీ హక్కులకు కోర్టులు సైతం న్యాయం చేయడం లేదు. వాస్తవంగా సమాజం ఒక శరీరం లాంటిది. అన్ని అంగాలు సజావుగా, సమతుల్యతలో ఉన్నప్పుడే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అలానే సమాజం ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని కులాలు, వర్గాలు పరస్పర సహకారంతో జీవిస్తాయి. బహుజనులు ఆర్థికంగా ఎదిగితే, అభివృద్ధి చెందిన వర్గాలకు కూడా లాభం. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్రంలో కోళ్లపరిశ్రమ ఏడాదికి దాదాపు 22,000 కోట్ల వ్యాపారం సాగిస్తోంది. 95 శాతం యజమానులు అభివృద్ధి చెందిన కులాల వారే. ఆ పరిశ్రమ మరింతగా అభివృద్ధి చెందాలంటే 85శాతం ఉన్న బహుజనుల (పేద, మధ్య తరగతి) ఆదాయం పెరిగినప్పుడే, వారు విరివిగా గుడ్లు, చికెన్ తిన్నప్పుడే అది సాధ్యమవుతుంది. మనం తెలంగాణ ఒక కులం, మిగతావన్నీ ఉప కులాలు అనే దృక్పథంతో ముందుకు వెళితే, అన్ని అవకాశాలతో అందరికి అవకాశం కల్పించగలిగితే, కాలక్రమేణా కులవ్యవస్థకు చెక్ పెట్టగలిగే అవకాశం ఉంటుంది. కావలసిందల్లా మానసిక మార్పు. ఓబీసీ, ఈబీసీ జనాభా లెక్కల అవసరం దేశానికి ఉంది.

# నయా ఉదారవాదం, జాతీయత

బూర్జువా జాతీయవాదంతో హిందుత్వ వాదాన్ని జోడించి దేశాన్ని నిర్మించవచ్చునని భావిస్తే అది జుగుప్సాకరమైనదే కాకుండా పూర్తిగా కొరగాని ఆలోచనే అవుతుంది. నయాఉదారవాదం రైతాంగ వ్యవసాయాన్ని పిండి పీల్చివేస్తుంటే దానికి హిందుత్వ తోడుగా నిలవడం వలన ఆ హిందుత్వ కు ఉండే ఏ పాటి ప్రజా బలమైనా కూడా అంతరిస్తుంది. ఈ లోపు అది ఏ విజయం సాధించినా, అది తాత్కాలికమే అవుతుంది. హిట్లర్ కూడా తన 'జాతీయ' వాదానికి మద్దతు కూడగట్టడానికి ఆ 1930 దశకపు ఆర్థిక సంక్షోభ కాలంలో ఉపాధి కల్పనకు పూనుకోవలని వచ్చిందన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. బూర్జువా జాతీయవాదం మొదట 17వ శతాబ్దంలో యూరప్ లో పుట్టింది. వలసవాద ఆధిపత్యానికి వ్యతిరేకంగా మూడవ ప్రపంచ దేశాలలో జరిగిన పోరాటాల సందర్భంగా అక్కడ తలెత్తిన జాతీయవాదం స్వభావ రీత్యానే యూరప్‌లో పుట్టిన జాతీయవాదానికి భిన్నమైనదిగా ఉంటుంది. ఐతే, కొంతమంది పశ్చిమ దేశాల మేధావులలో ఏ తరహా జాతీయవాదమైనా ఒకే స్వభావం కలిగినట్టుగా పరిగణించే ధోరణి ఉంది. యూరోపియన్ బూర్జువా జాతీయవాదాన్ని, వలసదోపిడీ కి వ్యతిరేకంగా తలెత్తిన జాతీయవాదాన్ని వీరు ఒకే గాటన కట్టి, దానిని అభివృద్ధి నిరోధకమైనదిగా భావిస్తారు. కాని, ఈ రెండు తరహాల జాతీయవాదాల నడుమ చాలా కీలకమైన తేడాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో కనీసం మూడు ముఖ్యమైన తేడాలు ఉన్నాయి. మొదటిది: యూరోపియన్ జాతీయవాదం మొదటినుండీ సామ్రాజ్యవాద స్వభావం తోటి ఉంది. రెండవది: అది ఎప్పుడూ భిన్నత్వాన్ని ఇముడ్చుకునే లక్షణం ఉన్నటువంటిది కాదు. తమ దేశంలో ఏదో ఒక సమూహాన్ని " వీళ్ళు మనవాళ్ళు కాదు" అన్నట్టు చూపి వారిని శత్రువులు గా పరిగణించేది. మూడవది: అది "జాతి" ( లేదా దేశం) అనేదానిని ఒక అవతారమూర్తి మాదిరిగా చూపించి దానిని ప్రజల కన్నా ప్రాధాన్యమైనదిగా పరిగణిస్తుంది. ఆ 'జాతి' లేదా 'దేశం' కోసం ప్రజలు అన్ని రకాల త్యాగాలనూ చేయవలసిందే తప్ప ఆ 'జాతి' ప్రజలకోసం చేసేదేమీ ఉండదు.

అదే వలసవాద దోపిడీ కి వ్యతిరేకంగా తలెత్తిన జాతీయవాదం చూస్తే పూర్తి భిన్నంగా ఉంటుంది. అది ఎన్నడూ సామ్రాజ్య విస్తరణ కోసం ప్రయత్నించలేదు. భిన్న జాతులను, సమూహాలను ఇముడ్చుకుని ఐక్యపరిచే ప్రయత్నమే చేసింది. ఒక దేశంగా విముక్తి సాధించడం ద్వారానే ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడతాయని భావించింది. అందుకోసమే దేశం విముక్తి సాధించాలని ప్రయత్నించింది. వలస విముక్తి పోరాటం బహుళ వర్గాలు కలిసి నిర్వహించిన పోరాటం. అందులో జాతీయ బూర్జువా వర్గం తోబాటు కార్మిక వర్గం, రైతాంగం కూడా భాగస్వాములయ్యారు. అందుచేత దీనిని యూరోపియన్ జాతీయవాదంతో కలిపి ఒకే గాటన కట్టడానికి వీలు లేదు. రైతులు సంఖ్యరీత్యా ఎక్కువగా ఉండడమే గాక ప్రాధాన్యత కలిగిన వర్గంగా ఉన్నారు. సామ్రాజ్యవాద అణచివేతను అందరికన్నా ఎక్కువగా భరించవలసివచ్చినది వీరే. అందుచేత కొంతమంది రచయితలు 'రైతు జాతీయవాదం' అని అన్నారు. కాని, 'జాతి' గా బతికి బట్ట కట్టాలంటే, సామ్రాజ్యవాద దాడిని తట్టుకుని తన ఉనికిని ఒక జాతి గా నిలుపుకోవాలంటే అది కేవలం రాజకీయ స్వాతంత్ర్యాన్ని పొందితే సరిపోదు. ఆ రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించడానికి కూడా రైతాంగం పూర్తి మద్దతు అవసరం. అటవంటప్పుడు ఆ రైతాంగానికి హాని కలిగించే ఏ విధానాన్ని చేపట్టినా, అది జాతి నిర్మాణానికి (దేశ నిర్మాణానికి) హాని కలిగిస్తుంది. సామ్రాజ్యవాదం ముందు ఒక్కటిగా నిలబడలేక దేశం ముక్కలు, చెక్కలైపోడానికి దారి తీస్తుంది. పెట్టుబడిదారీ అభివృద్ధి పంథా అంటేనే దాని ముఖ్య లక్షణం రైతాంగ వ్యవసాయం మీద, చిన్న ఉత్పత్తిదారులమీద దాడి చేసి వారిని నాశనం చేయడం. వలసపాలన నుండి కొత్తగా విముక్తి పొందిన దేశం సామ్రాజ్యవాదుల పట్టు నుండి బైట పడాలంటే రైతాంగం యొక్క మద్దతు, సహకారం అవసరం గనుక అటువంటి దేశంలో పెట్టుబడిదారీ పంథాలో అభివృద్ధి చేపట్టడం సాధ్యం కాదు. ఈ వాస్తవాన్ని వలస విముక్తి పోరాటాలు జరుగుతున్న కాలంలోనే గుర్తించారు. కమ్యూనిస్టులు కాకుండా ఇతరుల నాయకత్వంలో ఉద్యమాలు నడిచిన దేశాలలో కూడా అనుసరించిన అభివృద్ధి వ్యూహం పెట్టుబడిదారుల కార్యకలాపాలను అనుమతిస్తూనే వారిని అదుపు చేసేది గా ఉంటూ వచ్చింది. దీనినే మనం ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థను నిర్వహించడం అని అంటున్నాం. ఈ వ్యూహం అమలు లోనే వ్యవసాయంలో రైతాంగం లో దొంతరలు తలెత్తి ఆ రంగంనుండే పెట్టుబడిదారీ విధానం తలెత్తే ధోరణులు వచ్చాయి. భూస్వామ్య పెట్టుబడిదారులతో కొన్ని తరగతులు పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి దిశగా చేతులు కలిపాయి. భూస్వామ్య విధానాన్ని సమూలంగా నిర్మూలించే భూ సంస్కరణలు ఎన్నడూ దేశంలో జరగకపోవడం దీనికి దోహదపడింది. ఈ క్రమం జరుగుతున్నప్పటికీ, వ్యవసాయేతర రంగాలనుండి పెట్టుబడిదారీ శక్తులు వ్యవసాయ రంగం లోకి చొరబడేందుకు ప్రభుత్వాలు అనుమతించలేదు. విదేశీ అగ్రో-బిజినెస్ నే కాకుండా, స్వదేశీ గుత్త పెట్టుబడిదారీ వర్గాన్ని కూడా వ్యవసాయంలోకి ఇంతవరకూ అనుమతించలేదు. నయా ఉదారవాద విధానాల అమలుతో ఈ రక్షణ పూర్తిగా ఎగిరిపోయింది. పెట్టుబడిదారీ విధానాన్ని ఎటువంటి అడ్డూ, ఆపూ లేకుండా అన్ని రంగాలలోకీ, అన్ని ప్రాంతాలలోకీ చొరబడేట్టు చూడడమే నయా ఉదారవాద విధానపు లక్ష్యం. అందుచేత ప్రభుత్వ నియంత్రణలో నడిచే విధానాలకు, (అవి పెట్టుబడిదారీ విధానాలే అయినా,) నయా ఉదారవాదం వ్యతిరేకం. అందునా, రైతాంగ వ్యవసాయంలోకి విదేశీ పెట్టుబడిదారులను అనుమతించని విధానం అంటే మరీ వ్యతిరేకం. అందుకే నయా ఉదారవాదం రైతాంగ వ్యవసాయాన్ని దెబ్బ తీస్తుంది. భారత దేశంలో రైతాంగ వ్యవసాయం మీద అనేక మార్గాలలో దాడి జరుగుతోంది. మొదటిది, వ్యవసాయ ఉత్పత్తుల ధరలలో తీవ్ర ఎగుడుదిగుడులు సంభవిస్తూండడం. ప్రభుత్వ నియంత్రణ ఉన్న కాలంలో వ్యవసాయోత్పత్తుల ధరలు గనుక పెద్ద ఎత్తున పతనమైతే ప్రభుత్వ ఏజన్సీలు మార్కెట్ లో జోక్యం చేసుకుని అటు ఆహార ధాన్యాల విషయంలో గాని, ఇటు వ్యాపార పంటల విషయంలో గాని ధరల పతనాన్ని నిలువరించేవి. ప్రస్తుత ప్రభుత్వం వచ్చేదాకా, ఆహార పంటల విషయంలో రైతులకు కల్పించిన రక్షణ కొనసాగుతూనే వచ్చింది. ఐతే, వ్యాపార పంటల విషయంలో మాత్రం రక్షణను ఉపసంహరించారు. వాటితో ముడిపడివున్న ప్రభుత్వ ఏజన్సీలకు వ్యాపారంలో జోక్యం లేకుండా చేశారు. దాంతో ఆ ఉత్పత్తుల ధరలు పడిపోయినప్పుడు రైతులు అప్పుల పాలయ్యారు. ఆ అప్పులను తర్వాత వారెన్నటికీ తీర్చలేకపోయారు.

రెండవ వైపు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు నయా ఉదారవాద కాలంలో బాగా పెరిగాయి. కాని, పంటలకిచ్చే రేట్లు మాత్రం పెరగలేదు. నిజానికి వ్యాపార పంటల రేట్లు ప్రపంచ మార్కెట్ బట్టి ఉంటాయి. ప్రత్యేకించి రైతుల రుణాలమీద వడ్డీ భారం బాగా పెరిగింది. బ్యాంకులను ప్రైవేటీకరించడం దీనికి కారణం. ప్రైవేటు బ్యాంకులు కూడా వ్యవసాయ రంగానికి ఒక కనీస స్థాయిలో రుణాలు ఇవ్వాలని నిబంధనలు ఉన్నా ఆ ప్రైవేటు బ్యాంకుల వాటిని ఏనాడూ అమలు జరపలేదు. ప్రభుత్వ రంగ బ్యాంకులు సైతం వ్యవసాయ రంగ రుణాల విషయంలో ప్రభుత్వం అంతగా పట్టు పట్టకపోవడంతో చిన్న రైతులకు రుణాలను ఇవ్వడం బాగా తగ్గించారు. దాంతో రైతులు అనివార్యంగా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల బారిన పడి వారు వసూలు చేసే అత్యధిక వడ్డీలను చెల్లించుకోవలసివస్తోంది.

మూడవది : రైతుల పంటలకు దక్కే రేట్లను వారి వినిమయం కోసం కొనుక్కునే వస్తువుల రేట్లను, పోల్చి చూస్తే వ్యాపారంలోని అసమానతలు వెల్లడి అవుతాయి. రైతులు అమ్మేదగ్గర రేట్లు తక్కువగా ఉంటే, కొనే దగ్గర రేట్లు బాగా పెరిగిపోతున్నాయి. మరీ ముఖ్యంగా విద్యా, వైద్య రంగాల సేవల నుండి ప్రభుత్వం వేగంగా తప్పుకుంటున్న కారణంగా రైతులు తమ బిడ్డల విద్యకు, కుటుంబ సభ్యుల వైద్యానికి వెచ్చించే మొత్తం విపరీతంగా పెరిగిపోతోంది. నయా ఉదారవాద విధానాలే దీనికి కారణం.

నాలుగవది : గతంలో ప్రభుత్వం రైతాంగ వ్యవసాయానికి, పెట్టుబడిదారులకు మధ్య అడ్డుగోడగా, పెట్టుబడిదారులు చొరబడడానికి వీలు లేకుండా నిలబడేది. ఇప్పుడు నయా ఉదారవాద కాలంలో ఆ అడ్డుగోడ లేదు. దాంతో పెట్టుబడిదారులు యధేచ్ఛగా వ్యవసాయ రంగంలోకి చొరబడగలుగుతున్నారు. బహుళజాతి విత్తన కంపెనీలు, పురుగు మందుల కంపెనీలు తమ ఏజెంట్లద్వారా నేరుగా గ్రామాల్లోకి చొరబడగలిగాయి. ఆ ఏజెంట్లే వడ్డీ వ్యాపారులుగా కూడా వ్యవహరిస్తున్నారు. ఒకసారి వీరి వలలో రైతు చిక్కుకుంటే ఇక బైట పడడం అసంభవం. కాంట్రాక్టు వ్యవసాయం తలెత్తుతోంది. రైతుల వ్యవసాయాన్ని వివిధ పద్ధతుల్లో ఛిన్నాభిన్నం చేస్తున్నారు.

ఇప్పటివరకూ చెప్పినవే గాక ఇంకా చాలా ఉన్నాయి. ఈ పరిణామాలన్నింటి ఫలితంగా రైతులు భారీగా అప్పుల్లో కూరుకుపోయి నిష్ట దరిద్రులవుతున్నారు. 1995 నుండీ నేటి వరకూ 4 లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం ఈ పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రస్తుత ప్రభుత్వం రైతాంగ వ్యవసాయం మీద దాడిని మరో మెట్టు పైకి తీసుకుపోయింది. ఆహార పంటలకు సైతం మద్దతు ధరను ఉపసంహరించ్నకుంది. ఈ ప్రభుత్వ వైఖరికి నిరసనగా గత తొమ్మిది నెలలుగా డిల్లీలోవేలాది రైతుల ఆందోళన కొనసాగుతున్నది. ఈ విధమైన చర్యలు యాదృచ్ఛికంగా జరిగినవి కావు. మన దేశానికే ప్రత్యేకమూ కావు. వలన పాలనను అంతమొందించాక, కొన్ని సంవత్సరాలపాటు రైతాంగ వ్యవసాయంలోకి చొరబడకుండా పెట్టుబడిని అడ్డుకున్నాం. ఇప్పుడు ఆ అడ్డు తొలగిపోయింది. నయా ఉదారవాద కాలంలో అన్ని ఆటంకాలూ తొలగిపోవడంతో పెట్టుబడి వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా నష్టపరుస్తున్నది. ఏ మూడవ ప్రపంచదేశంలోనైనా, రైతులు దివాలా తీస్తున్నప్పుడు ఆ దేశాన్ని అభివృద్ధి చేయడం అసాధ్యం.

బూర్జువా జాతీయవాదానికి యూరప్ లో ఏ మాత్రమైనా మద్దత్తు లభించిందంటే అక్కడ ఎంతో కొంతమేరకు కార్మిక వర్గ స్థితిగతుల్లో మెరుగుదల తీసుకురావడమే. ఆ కాస్తైనా చేయగలిగారంటే దానికి కారణం ఆ బూర్జువా జాతీయవాదానికి గల సామ్రాజ్యవాద స్వభావం వల్లనే. ఆ మద్దతు కూడా పైపైనే లభించిందనడానికి మొదటి ప్రపంచ యుద్ధమే తార్కాణం.

సామ్రాజ్యవాద విస్తరణ కారణంగా యూరప్ లోని కార్మికులలో అధిక సంఖ్యలో వలసలు గా మారిన ఉష్ణ దేశాలకు తరలిపోయారు. దానివలన యూరప్ లో కార్మికులకు కొరత ఏర్పడింది. అప్పుడు కార్మిక సంఘాలు శక్తివంతంగా జోక్యం చేసుకుని కార్మికుల జీతాలను పెంచుకోగలిగాయి. ఉష్ణ దేశాలను వలసలుగా మార్చి, అక్కడ అప్పటికి ఉన్న పరిశ్రమలను విధ్వంసం చేసి యూరప్ నుండి నిరుద్యోగాన్ని ఆ దేశాలకు ఎగుమతి చేసింది సామ్రాజ్యవాదం. ఇంకోవైపు ఆ దేశాలనుండి కొల్లగొట్టి తెచ్చిన సంపద నుండి కొంత భాగాన్ని యూరప్ లోని కార్మికుల వేతనాలను పెంచడానికి వెచ్చించింది.

# చింతమనేని ప్రభాకర్ అరెస్టు దుర్మార్గం..

## ప్రతిపక్షాల పై అక్రమ కేసులు అప్రజాస్వామికం
## ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయించడం రాజ్యాంగ విరుద్ధం
## గంజాయి కేసు పెట్టడం దిగజారుడు తనానికి నిదర్శనం
## నరసరావుపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు

గుంటూరు, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలతో ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని శాంతియుతంగా ఆందోళన చేపట్టిన మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమని నరసరావుపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడిన వారిని అరెస్టు చేయడం సిగ్గుచేటని, తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన చింతమనేని వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి అక్కడికి వెళ్లి రెచ్చగొట్టే ధోరణి సమంజసం కాదన్నారు. శాంతియుతంగా చింతమనేని చేపట్టిన నిరసనను పోలీసులు ద్వంద్వ వైఖరితో అడ్డుకునే ప్రయత్నం చేయడమే కాక దుర్మార్గంగా గంజాయి కేసు పెట్టడం కక్షసాధింపు అన్నారు. వైసిపి ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతున్న చింతమనేని ఎదుర్కోలేక రెండేళ్ల వైసిపి పాలనలో 30కిపైగా అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని, రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని అనడానికి సాక్ష్యంగా నిలుస్తుంది అన్నారు. సీఎం సిమ్లాలో ఉన్న నా మనసు మాత్రం టిడిపి నేతలపై అక్రమ కేసులు బంధించడానికి పనిచేస్తుందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ టీడీపీ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త నిరసనలు విజయవంతం కాగా జీర్ణించుకోలేని వైసిపి ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ టిడిపి నేతలపై అక్రమ కేసులు బనాయించిన పనిగా పెట్టుకున్నారు. పోలీస్ స్టేషన్లలో ప్రజల హక్కులు హరింపబడుతాయి అని సాక్షాత్తు సుప్రీం కోర్టు ఒకవైపు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రాష్ట్రంలో అక్రమ కేసులు బనాయించి తగ్గటం లేదన్నారు. చింతమనేని ప్రభాకర్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించినట్లు అరెస్టు చేశామని చెప్పిన పోలీసులు గంజాయి అక్రమ రవాణా జరిగే ప్రాంతాల్లో తిరుగుతుందని అదుపులోకి తీసు కుంటామని చెప్పడం పోలీసుల ద్వంద వైఖరికి అద్దంపడుతోంది అన్నారు. ప్రభాకర్ పోలీసులు విధులకు ఆటంకం కలిగించాడని అనడం అవాస్తవమని, వైసిపి ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టారాని కక్షతో అక్రమ కేసులు పెట్టారని జీవి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్న ప్రతిపక్ష నేతల పై తప్పుడు కేసులు బనాయించి ఎందుకు



పోలీసులు వ్యవహరిస్తున్న తీరును ఆయన ఖండిస్తూ ఇలాంటి శ్రద్ధ వివేకానంద రెడ్డి హత్య కేసులో గాని మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు ,దుర్మార్గాల నివారణపై ఏనాడైనా దృష్టి పెట్టారా అని ఆయన మన ప్రశ్నించారు. రాజ్యాంగంలో స్వేచ్ఛను సూచించే 19వ నిబంధన రాష్ట్రంలో ఉందో లేదో అర్థంకాని పరిస్థితి అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, రాజారెడ్డి రాజ్యాంగంతో ప్రశ్నించే గొంతులను నొక్కటం దారుణమని ఇటువంటి దుర్మార్గాలను యావత్ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన కోరారు.



## అభివృద్ధికి ఆమడ దూరంలో సాయికాలనీ

**కుక్కలు పందుల స్వైర విహారం – అత్యంత అధ్వానంగా అంతర్గత రహదారులు**

**పట్టించుకోని పంచాయతీ అధికారులు – ప్రజలు విజ్ఞప్తి చేసినా స్పందించని అధికారులు**



చీరాల(ఒంగోలు) ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: : ఓ పక్క కరోనామహమ్మారి ప్రజలను భయపెడుతుంటే, మరోప్రక్క అధికారుల నిర్లక్ష్యం, ప్రజలను మరింతభయాందోళనకు గురిచేస్తుంది. చీరాలమండలం బుర్లవారిపాలెంపంచాయతీ పరిధిలోని, సాయికాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో వుంది.అద్వాన్నంగా అంతర్గత రహదారులు, కుక్కలు,పందుల స్వైరవిహారం, పట్టించుకోని పంచాయతీఅధికారులు, ప్రజలు విజ్ఞప్తి చేసినా స్పందించని అధికారులు, అధ్వానంగా పారిశుధ్యం,గుంతలమయం అయిన అంతర్గత రహదారులు ప్రజలనుభయాందోళనకు గురిచేస్తుంది. ఇళ్ళ మధ్య సహజీవనం చేస్తున్న కుక్కలు,పందులు ఎటువంటి అంటురోగాలకు కారణమవుతాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.ఎన్నిసార్లు పంచాయతీ అధికారులకు వేడుకున్నా, వారికి చీమ కుట్టినట్లయినా లేదు. ఏకేపీ కళాశాల ప్రక్కనుండి సాయి కాలనీకి వెళ్ళే దారి, గుంతలమయమై అధ్వానంగా మారింది. చీకటిఅయినతర్వాత, ఎక్కడ ఎ గుంత ఉందో,తెలియక తరచూ,వాహనచోదకులు రోడ్డుప్రమాదాల బారిన పడుతున్నారు.కనీసం సంబంధితఅధికారులు స్పందించి, తక్షణం పారిశుధ్యం మెరుగుపరచడంతో పాటు, కుక్కలు,పందుల బెడదనుండి కాపాడాలని, సాయికాలనీవాసులు అధికారులను వేడుకుంటున్నారు. దాంతోపాటు అంతర్గతరహదారులు బాగు చేయలేకపోయినా, ప్రధాన రహదారికి అయినా మరమ్మతులు చేయించాలని వారు కోరుతున్నారు.

## 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ చిన్న పిల్లల తల్లులు తప్పని సరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలి: సర్పంచ్ బొక్క రవికుమార్, ఉపసర్పంచ్ బెల్లంకొండ సుబ్బారావు



కంచికచర్ల, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలో గండేపల్లి గ్రామ పంచాయితీలో మంగళ వారం నాడు 140 కోవిడ్ వ్యాక్సిన్ టీకాలు వేయడం జరిగిందని సర్పంచ్ బొక్క రవికుమార్ ఉపసర్పంచ్ బెల్లంకొండ సుబ్బారావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకరోనా వైరస్ సెకండ్ వేవ్ తీవ్రత అధికంగా ఉన్నందున్న 18 సంవత్సరాలు దాటి న ప్రతి ఒక్కరు కోవిడ్ వ్యాక్సిన్ టీకాలు తప్పనిసరిగా వేయించుకొవలని తెలిపారు. కరోనా వైరస్ థర్డువే ముప్పు వుండవచ్చును అని వైద్యులు హెచ్చరిస్తున్న తరుణంలో ఐదు సంవత్సరాలలోపు పిల్లల తల్లులకు వ్యాక్సిన్ వేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వారికి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు మాస్క్ ధరించండం శానిటైజర్ ఉపయోగించడం సామాజిక దూరం పాటించడం వల్ల కరోనా ఉధృతిని అదుపు చేయవచ్చునని, చిన్న పిల్లల తల్లులు పిల్లలను బయట తీసుకు రావడం మంచిది కాదని కరోనా వైరస్ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కరోనా వైరస్ నుండి బయటపడడానికి దోహదం చేసినోళ్ళం అవుతామని అన్నారు. మంగళవారం నాడు గండేపల్లి గ్రామ పంచాయతీ లో వ్యాక్సిన్ టీకాలు వేయడం జరిగిందని సర్పంచ్ బొక్క రవికుమార్ ఉపసర్పంచ్ బెల్లంకొండ సుబ్బారావు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరం. నరసమ్మ, పరిటాల.రామకోటేశ్వరరావు(రాము) పంచాయతీ కార్యదర్శి సరోజ బాయ్, ఎఎన్ఎం శిరీష, ఆశా వర్కర్లు, తలమాల. కృష్ణకుమారి, మంగళ పూడి. జవలేశ్వరం, బొక్కా. రాజకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్. నాగరాణి, రోజ్మేరీ, వి.ఆర్.ఓ సతీష్, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ ను కలసిన గోదా జాన్ పాల్ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



గుంటూరు, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లో 30 సంవత్సరాల పైబడి దళిత ఉద్యమాలలో అంబేద్కర్ ఆలోచన విధానంతో పనిచేస్తూ న్యాయవాదిగా దళిత గిరిజనులకు ఎన్నో సేవలందించిన వ్యక్తి నిరంతర పోరాట యోధుడు శ్రామికుడు మారుమూడి విక్టర్ ప్రసాద్ కి ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవిని ఇవ్వడం ఏంతో హర్షించదగ్గ విషయం అంటూ ఆయనను దుశ్శాలువ తో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో లో ఎస్సీ ఎస్టీ లకు సంబంధించిన కేసులను అధికారులు పక్కదారి పట్టిస్తూన్నారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు లలో ముద్దాయిలకు స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా చూడాలని అలాగే రాష్ట్రంలో సివిల్ రైట్స్ డే పేరిట ప్రతి నెల చివరి రోజులలో జరగవలసిన కార్యక్రమాలు జరిపించడం లో అధికారులు పూర్తిస్థాయి నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అలాగే ఇప్పటికే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న కేసులను చార్జిషీట్లు ద్వారా ముందుకు నడిపి ముద్దాయిలకు కఠినతరమైన శిక్షపడేలా చూడాలని దానితోపాటు రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ పై శ్రద్ధ పెట్టి ఆ కమిటీ ద్వారా పెండింగ్ కేసుల తో పాటు ఎక్స్గ్రేషియాలు కూడా త్వరితగతిన బాధితులకు అందేలా చూడాలని మెమోరాండం ఎస్సీ కమిషన్ చైర్మన్ శ్రీ మారుమూడి విక్టర్ ప్రసాద్ కు ఇవ్వడం జరిగింది.. స్పందించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ వీటన్నింటిపై త్వరలో ప్రతి జిల్లాలో రివ్యూ మీటింగ్ ద్వారా ప్రతి పెండింగ్ కేసులను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు...ఆయనను సత్కరించి కలిసినవారిలో లో పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు దర్శి శ్రీనివాస్ గాంధీ, వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కీర్తి పాటి వెంకటేశ్వర్లు పామర్రు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గోదా స్టీవెన్ సన్ మంగళగిరి నాయకులు జంగం ఉదయ్ కుమార్ నరసరావుపేట నాయకులు చావా సామేలు తదితరులు ఉన్నారు...

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుంది : జిల్లా జాయింట్ కలెక్టర్ కె మాధవీలత



కంచికచర్ల ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: ప్రతి ఒక్క రూ భయపడకుండా కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకో వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మాధవి లత పేర్కొన్నారు కంచికచర్ల లో మంగళవారం జరుగుతున్న మెగా కోవిడ్ వ్యాక్సిన్ కార్యక్రమంలో భాగంగా సచివా లయం రెండు ను ఆకస్మాత్తుగా జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మాధవి లత, ఆకస్మాత్తుగా పరిశీలించడం జరి గింది ఈసందర్భంగాజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎమ్మార్వో ఆఫీస్ ఎండిఓ ఆఫీస్ చుట్టూ తిరిగే అవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే సేవలు అందించేలా సచివాలయాలు ఏర్పాటు చేయ డం జరిగిందని కావున ప్రజలు సచివాలయ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు అలాగే ప్రజలు ప్ర తి ఒక్కరూ భయపడకుండా కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోని కరోనా వైరస్ నివారించాలన్నారు అంతే కా కుండా రేషన్ కార్డు రావడం లేదు అని అపోహలు వ ద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందన్నా రు అలాగే రేషన్ వచ్చిన వారు ఏమైనా ఆ కార్డులో సమస్యలు ఉంటే సచివాలయాన్ని వార్డు వాలంటీర్ ద్వారా సందర్శించి పరిష్కరించుకోవచ్చు అన్నారుఈ కార్యక్రమంలో తహసిల్దార్ వడ్డేశ్వరాపు.రాజాకు మా రి, ఎం. డి. ఓ. కే. శిల్ప, ఆర్.ఐ. శిరీష, సర్పంచ్ వేల్పు ల. సునీత, శ్రీనివాస రావు, ఉప సర్పంచ్ వేమా. సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి కనగల. రవి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



చందోలు (పిట్టలవానిపాలెం),ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని పాఠశాల హెచ్ఎం మురళీధరరావు అన్నారు.మండల పరిధిలోని చందోలు శ్రీ నీలి బంగారయ్య జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయరాలుగా పనిచేస్తున్న గుంటి నాగసీతామహాలక్ష్మి మంగళవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా స్థానిక పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన గుంటి నాగసీతామహాలక్ష్మి ఎందరో విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దాలని చెప్పారు.తమ ఉద్యోగ బాధ్యతలను ఎంతో అంకితభావంతో పని చేసే వారని చెప్పారు.అంకితభావంతో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు ఎప్పుడు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని చెప్పారు.ప్రభుత్వ ఉద్యోగాలలో ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైందని తెలిపారు. బిల్ కలెక్టర్ నుంచి మొదలుకొని దేశ ప్రధాని వరకు ఉపాధ్యాయుల చేతిలోనే చదువుకున్నారని పేర్కొన్నారు. అనంతరం గుంటి నాగసీతామహాలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి మునీర్, వైస్సార్సీపీ మండలం కన్వీనర్ బాజీ, రాష్ట్ర వైస్సార్సీపీ మైనారిటీ నాయకులు హుస్సేన్, పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గున్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్నవారికి, నాటుసారాతయారీదారులకు, సెగలు పుట్టిస్తున్న సెబ్ సి.ఐ.

- ఆకస్మిక దాడులతో బేంబేలెత్తిపోతున్న అక్రమ నాటుసారా తయారీదారులు
- నాటుసారా అన్నదే లేకుండా చేస్తానంటున్న సెబ్ సి.ఐ. సోమయ్య
- అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై కూడా ఉక్కుపాదం
- అక్రమంగా ఇసుక తరలిస్తున్న,రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత





చీరాల(ఒంగోలు) ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: : ఇటీవల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో(సెబ్), చీరాల సర్కిల్ ఇన్స్పెక్టర్గా సోమయ్య బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, అక్రమంగా నాటుసారా తయారు చేస్తున్న, అక్రమంగా ఇసుక తరలిస్తున్న,వారికి సెగలు పుడుతూ, కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు మంగళవారం చినగంజాం మండలం పరిధిలో ఇసుక అక్రమ రవాణా దారులపై మెరుపు దాడులు చేశారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. ఇసుకను ట్రాక్టర్లను, చినగంజాం పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు చీరాల సెబ్ సీఐ సోమయ్య చెప్పారు.ఎన్ని ఎత్తులు వేసినా, ఎంత దొంగ చాటుగా, గుట్టుగా, చాలా రహస్యంగా, నాటు సారా తయారీకి అవసరమై, దాచిఉంచిన బెల్లంఊటను సైతం, స్వయంగా సెబ్ సీఐ గుర్తించి, వేలాది లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేస్తుండటంతో, ఏమీ చేయాలో అర్థం కాక,నాటు సారా తయారీ దారులు అల్లాడిపోతున్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు, చీరాల మండలంలోని ఈపూరుపాలెంలోని నాటు సారా తయారీ స్థావరాలపై మెరుపుదాడులు చేశారు. ఈసందర్భంగా నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లంవూట నిల్వలను డ్రమ్ముల్లో పోసి గుంతలు తీసి దాచి ఉంచడాన్ని వారు గుర్తించారు. ఆ డ్రమ్ములను వెలికితీసి,ఎనిమిదివందల లీటర్ల బెల్లంఊటను ధ్వంసంచేసినట్లు, చీరాల సెబ్ సీఐ సోమయ్య చెప్పారు.దీంతో చీరాల మండలం నుండి చిన్నగంజాం మండలం వరకు, అంతేగాక చీరాల సభ పరిధిలోని ఆయా మండలాలలో, నాటు సారా తయారు చేసే వాళ్ళు, విక్రయించే వాళ్లు, అక్రమంగా మద్యం విక్రయించే వాళ్ళు బెంబేలెత్తిపోతున్నారు.ఇదే విధానం కొనసాగితే, అక్రమంగా మద్యం అమ్మటాన్ని ఆపడంతో పాటు, నాటుసారా అన్నది లేకుండా, సెబ్ సీఐ సోమయ్య చేయగలరని ఆత్మవిశ్వాసాన్ని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ప్రత్యేకించి సెబ్ సి.ఐ.సోమయ్య బాధ్యతలు స్వీకరించిన కొద్దిరోజుల్లోనే, అటు నాటుసారా తయారీకి, ఇటు అక్రమంగా మద్యాన్ని విక్రయించడానికి భయపడేలా చేస్తున్న తీరుపట్ల, మహిళలు హర్షం వ్యక్తంచేస్తూ సెబ్ సిఐ సోమయ్యకు, తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

– చీరాల ప్రాంతంలో అక్రమంగా ఇసుక తరలింపు, నాటుసారా లేకుండా చేస్తా – సెబ్ ఇన్స్పెక్టర్ సోమయ్య

ప్రకాశంజిల్లా స్పెషల్ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్కమిషనర్, సెబ్ ఒంగోలు సూపరిండెంటెంట్ ల ఆదేశాల మేరకు,నాటుసారా తయారీని నిర్మూలించేందుకు, విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నామని, త్వరలోనే అక్రమంగా నాటుసారా తయారీ, అక్రమంగా ఇసుక తరలింపు, చీరాలప్రాంతంలో లేకుండా చేస్తానని సోమయ్య ఈ సందర్భంగా చెప్పారు.

# జగనన్న స్మార్ట్ టౌన్ పథకానికి గుడివాడ పట్టణంలో 4 వేల దరఖాస్తులు

## మధ్యతరగతి ప్రజల కోసం ఇళ్ళస్థలాలు 400 ఎకరాల భూములను సేకరిస్తున్నాం

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 31: సీఎం జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న స్మార్ట్ టౌన్ పథకానికి గుడివాడ పట్టణంలో దాదాపు 4 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. రాష్ట్రంలోని పట్టణాలు, నగరాల్లో సరసమైన ధరలకే ప్లాట్ల పథకం జగనన్న స్మార్ట్ పథకానికి సంబంధించి వచ్చిన దరఖాస్తులు, భూసేకరణకు సంబంధించి తీసుకుంటున్న చర్యలపై మంత్రి కొడాలి నాని మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 30.70 లక్షల మంది పేదలకు ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా ఇళ్ళపట్టాలను అందజేసిందన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో జగనన్న స్మార్ట్ పథకానికి సీఎం జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. మొదటి విడతగా జిల్లాలో మచిలీపట్నం కార్పోరేషన్ తో పాటు గుడివాడ మున్సిపాలిటీని ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. రూ.3 లక్షల నుండి రూ. 18 లక్షల లోపు సంవత్సర ఆదాయం కల్గిన వారంతా ఈ పథకం కింద అర్హులని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు సైతం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఎంపికైన లబ్ధిదారుల వార్షిక ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని 150, 200, 250 చదరపు గజాల విస్తీర్ణం కల్గిన ఫ్లాట్లను కేటాయిస్తామన్నారు. ప్లాట్లను కేటాయించేందుకు గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు పరిధిలో దాదాపు 400 ఎకరాల భూములను సేకరిస్తున్నామన్నారు. ఇప్పటికే ఆయా భూములను జిల్లా కలెక్టర్ జే నివాస్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ కే మాధవీలతతో కలిసి పలుమార్లు పరిశీలించి ఎంపిక చేశామన్నారు. రైతులతో కూడా మాట్లాడుతున్నామని చెప్పారు. రైతులు, ప్లాట్లు కొనుగోలు చేసే లబ్ధిదారులకు నష్టం లేకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండే ప్రాంతాన్ని ఎంపిక చేశామన్నారు. గుడివాడ పట్టణానికి రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో ఎటువంటి సౌకర్యాలు లేని చోట అనధికారిక లేఅవుట్లు వేసి గజం రూ. 10 వేల వరకు అమ్ముతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో జగనన్న స్మార్ట్ టౌన్ పథకం ద్వారా గజం రూ. 4 వేలకే లభించే అవకాశం ఉంటుందన్నారు. భూసేకరణ అనంతరం వైఎస్సార్ జగనన్న మోడల్ కాలనీలను నిర్మిస్తామన్నారు. విశాలమైన రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కమ్యూనిటీ హాలు, పాఠశాల భవనం, ఆరోగ్య కేంద్రం, షాపింగ్ సెంటర్, బ్యాంక్, మార్కెట్ వాకింగ్ ట్రాక్, పిల్లల ఆటస్థలం, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు కూడా సమకూరతాయన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో జగనన్న స్మార్ట్ టౌన్ పథకానికి సంబంధించి 3.94 లక్షల ఫ్లాట్లకు డిమాండ్ ఉందని తెలిపారు. వచ్చే విజయదశమి నాటికి ఈ పథకానికి సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించినట్టు చెప్పారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను కూడా సీఎం జగన్మోహనరెడ్డి నెరవేర్చుతున్నారని మంత్రి కొడాలి నాని తెలిపారు.



## పొన్నూరులో ఘనంగా అంకినీడు జన్మదిన వేడుకలు



పొన్నూరు, ఆగస్టు31 ప్రజా పాలన ప్రతినిధి: వై ఎస్ ఆర్ సి పి యువ నాయకుడు నన్నపనేని అంకినీడు చౌదరి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పొన్నూరు ప్రాంతంలోని ఆయా మండలాల వైసిపి కార్యకర్తలు, నాయకులు వందలాది మంది అంకినీడు చౌదరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక వై ఎస్ ఆర్ సి పి ముస్లిం మైనార్టీ నాయకుడు నాజర్ తో పాటు తదితర నేతలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



పొన్నూరు, ఆగస్టు31 ప్రజా పాలన ప్రతినిధి:తెనాలి సబ్ కలెక్టర్ నిధిమీనా మంగళవారం పొన్నూరు పట్టణంలో సచివాలయాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పెండింగులో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన మెగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంట తహాశీల్దార్ పద్మనాభుడు, మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



## కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో నియోజకవర్గ రైతులు, డ్వాక్రా మహిళలకు రూ.42 కోట్ల రుణాలు పంపిణీ

జగ్గయ్యపేట, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ( కేడీసీసీ ) ల ఆధ్వర్యంలో జ గ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని రైతన్నలు, డ్వా క్రా అక్కచెల్లెమ్మలకు రూ. 42 కోట్ల మెగా రుణాలను పంపిణీ చేశారు. మంగళవారం జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని బి కన్వెన్షన్ హాల్ లో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో జరి గిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీ తోట త్రి మూర్తులు, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చై ర్మన్ మొండితోక అరుణ్ కుమార్ ము ఖ్యఅతిథులు గా పాల్గొని రైతులు, డ్వాక్రా మహిళలకు రూ. 42 కోట్ల రూపాయల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. అ నంతరం ముఖ్యఅతిథులను, పిఏ సి ఎస్ అధ్యక్షుల ను గజమాల, శాలువ, మెమెంటో లతో ఘనంగా స త్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త సామినేని రవిచంద్ , కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్లు కొ మ్మినేని రవిశంకర్, వేములకొండ రాంబాబు విమలా భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను, వై ఎస్ఆర్ సీపీ యువనాయకులు సామినేని వెంకటకృ ష్ణ ప్రసాద్, జగ్గయ్యపేట నియోజకవర్గ సహకార సం ఘ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ లు, కేడీసీసీ బ్యాంకు, సిబ్బంది, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 1.21 కోట్ల కార్డుదారులకు పీఎంజీకేవై కింద ఉచితంగా బియ్యం పంపిణీ చేశాం - 81.89 శాతం నిత్యావసరాలను అందజేశాం:

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగష్టు 31: రాష్ట్రంలో ఒక కోటి 21 లక్షల 66 వేల 662 కార్డుదారులకు రేషన్ డీలర్ల ద్వారా పీఎంజీకేవై కింద ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసినట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో మొత్తం ఒక కోటి 48 లక్షల 56 వేల 590 బియ్యం కార్డులు ఉన్నాయని, ఈ కార్డుల్లోని ఒక్కో కుటుంబ సభ్యుడికి 5 కేజీలు చొప్పున బియ్యాన్ని ఉచితంగా అందజేయడం జరుగుతోందన్నారు. ఇదిలా ఉండగా కర్నూలు జిల్లాలో 9 లక్షల 70 వేల 743 కార్డులకు ఉచితంగా బియ్యాన్ని సరఫరా చేశామని తెలిపారు. అలాగే ప్రకాశం జిల్లాలో 7 లక్షల 92 వేల 730 కార్డులకు, పశ్చిమగోదావరి జిల్లాలో 10 లక్షల 37 వేల 477 కార్డులకు, వైఎస్సార్ కడప జిల్లాలో 6 లక్షల 60 వేల 668 కార్డులకు, చిత్తూరు జిల్లాలో 9 లక్షల 66 వేల 613 కార్డులకు, విశాఖపట్నం జిల్లాలో 11 లక్షల 10 వేల 325 కార్డులకు, విజయనగరం జిల్లాలో 6 లక్షల 24 వేల 407 కార్డులకు, అనంతపూర్ జిల్లాలో 10 లక్షల 35 వేల 269 కార్డులకు, గుంటూరు జిల్లాలో 11 లక్షల 41 వేల 729 కార్డులకు, తూర్పుగోదావరి జిల్లాలో 14 లక్షల 12 వేల 631 కార్డులకు, కృష్ణా జిల్లాలో 10 లక్షల 01 వేల 382 కార్డులకు, శ్రీకాకుళం జిల్లాలో 7 లక్షల 19 వేల 045 కార్డులకు, నెల్లూరు జిల్లాలో 6 లక్షల 93 వేల 643 కార్డులకు ఉచితంగా బియ్యాన్ని అందజేసినట్టు తెలిపారు.

## వృద్ధ దంపతులు ఆత్మహత్య

పొన్నూరు, ఆగస్టు31 ప్రజా పాలన ప్రతినిధి :పొన్నూరు మండలం కసుకర్రు గ్రామంలో మంగళవారం వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. పొన్నూరు రురల్ ఎస్.ఐ భాగ్యరాజు కథనం ప్రకారం కసుకర్రు గ్రామంలో నాగిశెట్టి ధన కోటేశ్వరరావు(65)ఆయన భార్య శివమ్మ (55) దంపతులు ఇరువురు తమ స్వంత ఇంట్లో నివసిస్తున్నారు. వీరురువురు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరికి ముగ్గురు సంతానం వున్నారు. ఆ ముగ్గురు వేర్వేరు చోట్ల కుటుంబాలతో నివసిస్తున్నారు.మంగళవారం మధ్యాహ్నం పొరుగున ఉంటున్న ఓ మహిళ వృద్ధ దంపతులు ఇద్దరూ ఇంట్లో ఉండి ఎంత పిలిచినా పలక లేదని ఇరుగుపొరుగు వారిని పిలిచి పరిశీలించారు. వెంటనే వారి కుమారుడు కూడా విషయం తెలుసుకుని అక్కడకు చేరుకున్నాడు. వారిరువురు ఒకేసారి ఆత్మహత్యకు పాల్పడిన సంగతి గుర్తించి పొన్నూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు త్రాగిన పురుగుల మందు డబ్బా ప్రక్కన పడివుందని ఎస్.ఐ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మృతుల కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్.ఐ భాగ్యరాజు విలేకరులకు తెలిపారు.

## పొన్నూరు ఆప్తమిత్ర సేవాసమితి వ్యవస్థాపకులు



పొన్నూరు, ఆగస్ట్31 ప్రజా పాలన ప్రతినిధి: అంకినీడు చౌదరి గారి జన్మదిన సందర్భంగా పొన్నూరులో ఉన్నటువంటి ముస్లిం మదరసాలైన మదరస మెహబూబియా నిస్వాన్ , మదరస జీనతుల్ ఉలుమ్, మదరస ఫాతిమ నిస్వాన్ మదర్సాలకు ఆర్థిక సహాయం అందచేసారు .

## పట్టుబడిన మద్యం సీసాలు... మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీసులు



కంచికచర్ల ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగా ణా రాష్ట్రం నుండి అక్రమంగా మద్యం సీసాలు రవా ణా చేస్తున్న సంఘటనలు ఆరుగురు వ్యక్తులను అ దుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 250 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొన్నట్లు నందిగామ డీఎస్పీ జి నాగేశ్వర్ రెడ్డి అన్నారు. పట్టుబడిన మద్యం సీసా లతో పాటు మద్యం సీసాలు రవాణా చేస్తున్న లారీని సీజ్ చేసినట్లు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీ స్ స్టేషన్లో పెట్టుబడిన మద్యం సీసాలను మీడియా ముందు ప్రవేశపెట్టి కేసు వివరాలను వివరించారు. జి ల్లా యస్పీ సిద్ధార్థ్ కౌశిల్ ఆదేశాల మేరకు నందిగామ రూరల్ సిఐ ఐ వి నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో స్థా నిక ఎస్ఐ పి సుబ్రహ్మణ్యం జె లక్ష్మి సిబ్బంది తో కలి సి మంగళవారం ఉదయం మండలం లోని దొనబండ చెక్పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేశారన్నారు. ఈ త నిఖీ లలో భాగంగా తెలంగాణ నుండి వస్తున్న లారీ ఎంపీ 39 వి 2688 నుండి అనుమానం వచ్చి తనిఖీ చేశారన్నారు. ఇందులో తెలంగాణ రాష్ట్ర కు చెందిన 240 క్వార్టర్ బాటిల్ మద్యం సీసాలు పశ్చిమ గోదా వరి జిల్లా నిడుదవోలు కు అక్రమంగా రవాణా చేస్తు న్నట్లు గుర్తించారన్నారు. ఈ ఘటనలో నిడుదవోలు కు చెందిన పుచ్చకాయల ప్రసాద్, కామన దుర్గారావు అనే ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, ప ట్టుబడిన మద్యం సీసాలతో పాటు లారీని సీజ్ చేసి నట్లు తెలిపారు. అలాగే మరో సంఘటనలో తెలంగా ణ నుండి అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న 4 గు రు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుం డి 11 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని సీజ్ చేసి నట్లు తెలిపారు. ఈ రెండు సంఘటనల్లో మొత్తం 151 మద్యం సీసాలు సీజ్ చేసి 6 గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ఐ వి నాగేంద్ర కుమార్ యస్ఐ బి సుబ్రహ్మణ్యం జె లక్ష్మి పాల్గొన్నారు.

## లారీ ఢీకొని బాలుడి దుర్మరణం: మరొకరికి తీవ్ర గాయాలు



ఇబ్రహీంపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: జాతీయ రహదారిపై ఇబ్రహీంపట్నం వేడినీళ్ల కెనాల్ వద్ద మంగళవారం జరిగిన ప్రమాదంలో ఓ బాలుడు దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం ప్రకారం ఇబ్రహీంపట్నంకు చెందిన చదల హనుమంతరావు, శివకుమారి దంపతులు కొండపల్లి పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరి కుమారుడు శివశంకర్ (14) స్నేహితుడితో కలిసి పెట్రోల్ కోసం విజయవాడ రోడ్డు వైపు వెళ్తుండగా వెనుక నుంచి లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో శివశంకర్ దుర్మరణం చెందగా, స్నేహితుడికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. మున్సిపల్ అధికారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అధికారమైనా ప్రతిపక్షమైనా.. ప్రజల పక్షానే తెలుగు దేశం పార్టీ

### తానా ఫౌండేషన్ వారి సేవలు

### అభినందనీయం:మాజీ శాసనసభ్యురాలు సౌమ్య




నందిగామ, 31 ఆగష్టుప్రజాపాలనప్రతినిధి: పట్టణంలో డి,వి.ఆర్ ఏరియా హాస్పిటల్ నందు స్థానిక తెదేపా నేతలతో కలి సి తానా ఫౌండేషన్ వారి (ప్రెసిడెంట్: అంజయ్య చౌ దరి లావు, దాతలు ఫౌండేషన్ చైర్మన్ :వెంకటరమణ యార్లగడ్డ మరియు న్యూజెర్సీ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ వంశీ వాసిరెడ్డి గార్ల) సహకారంతో కోవిడ్ పేషెంట్ల కొర కు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లను హాస్పిటల్ వారికీ మాజీ శాసనసభ్యురాలుతంగిరాల సౌమ్య అందజేశారు అనంతరం ఆమె మాట్లాడుతూదేశం కానీ దేశంలో ఉన్న తెలుగువారి మీద ఉన్న ప్రేమతో తానా ఫౌండేషన్ వా రు అంధిస్తున్న సేవలు చిరస్మరణీయంఅన్నారుకోవిడ్ బాధితుల అవసరార్థం లక్షన్నర విలువ చేసే ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు ఇవ్వడం గొప్ప విషయంప్రెసిడెంట్: అం జయ్య చౌదరి లావు దాతలు ఫౌండేషన్ చైర్మన్ వెం కటరమణ యార్లగడ్డమరియు న్యూజెర్సీ రీజినల్ వై స్ ప్రెసిడెంట్ వంశీ వాసిరెడ్డి లకుప్రత్యేక కృతజ్ఞత లుతెలిపారువైద్యాధికారులు కూడా బాధితుల అవసరార్థం వీటిని వినియోగించాలని భవిష్యత్తులో ఇంకా ఎలాంటి మంచి పనులు చేయడానికి మేము ముందే ఉంటామని ఆమె తెలియజేసారు.

## కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి




ఏలూరు ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: .దెందులూరు శాసనసభ్యులు కొట్టారు అబ్బయ్య చౌదరి గారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముందుగా నాయకులకు ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూరు చింతమనేని ప్రభాకర్ అనే వ్యక్తి ఒక రౌడీగా గుండాల వ్యవహరిస్తున్నారు అన్నారు టిడిపి పాలనలో చింతమనేని ప్రభాకర్ పై ఇరవై ఏడు కేసులు నమోదయ్యాయి కొల్లేరు ఫారెస్ట్ అధికారులు తాసిల్దార్ పోలీసులపై అధికారులపై దాడి చేసినప్పుడు చంద్రబాబు నాయుడు ఏమయ్యారు అధికారుల పై దాడి చేసిన రౌడీ షీటర్ నీ వెనకేసుకొచ్చి డిజిపి కి లెటర్ రాయడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు మీలాగా శవరాజకీయాలు చేయలేదన్నారు రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీయాలని చంద్రబాబు చూస్తున్నారన్నారు ఖబర్దార్ చింతమనేని నీ నోటికొచ్చినట్లు మరోసారి మా ముఖ్యమంత్రిగారు గురించి మరోసారి నోరు పారేసుకుంటే దెందులూరు నియోజకవర్గం నుండి తరిమి కొడదామని చాలెంజ్ చేశారు ఈ కార్యక్రమంలో దెందులూరు శాసనసభ్యులు కోటార్ అబ్బయ్య చౌదరి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 10 గ్రామాలకు అందుబాటులోనే 2వ సచివాలయం నిర్మించాలని వినతి



వేటపాలెం, ఆగష్టు 31 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని చల్లారెడ్డిపాలెం గ్రామ పంచాయితీలో ఉన్న 10 గ్రామాలకు అందుబాటులో ఉన్న ప్రాంతంలో 2వ సచివాలయ నిర్మాణం చేపట్టాలని మంగళవారం పలు గ్రామల పెద్దలు తహసిల్దారు కె. సంధ్యశ్రీకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా చల్లారెడ్డిపాలెం పంచాయితీ పరిధిలోని చల్లారెడ్డిపాలెంకు సచివాలయ పరిధిలో ఒక సచివాలయ నిర్మాణం దాదాపు పూర్తి కావస్తుందని రెండవ సచివాలయం క్రింద 10 గ్రామాలు ఉన్నాయని వాటికి అందుబాటులోని 485, 487లలో పునాదులు తీసి, మెటల్ కూడా తొలించటం జరిగిందని దాని నిర్మాణాలు ఆపమని, నాయకులు చెప్పారంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ సచివాలయం నిర్మాణం మొదలుపెట్టిన ప్రాంతం 10 గ్రామాల వారికి అందుబాటులో ఉంటుందని, సచివాలయ నిర్మాణానికి సదరు 485, 487 సర్వే నంబర్లలోని భూమిని కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాయిల తిరుపతయ్య, వాయిల పెద శ్రీను. కొండూరు ఆనంద రాజు, కుమారి యోహాను తదితరులు పాల్గొన్నారు.

# నీరిచ్చినా... సాగు చేయలేం



ఈ సంవత్సరం రాష్ట్రప్రభుత్వం, జిల్లా అధికారులు నీరు సమృద్ధిగా ఉంది రెండవ పంటసాగు చేసుకోండి అని 6.5లక్షల ఎకరాలకు అనుమతి ఇచ్చారు. అయినా, రైతులు 1.20లక్షల ఎకరాలు మాత్రమే సాగు చేశారు. .మిగిలిన అయిదు లక్షల ఎకరాలు నీరు ఉన్నా సాగుచేయకుండా ఖాళీగా ఉంచారు. కొన్ని గ్రామాల రైతులు మా చెరువుకు, మా గ్రామాలకు నీరు విడుదల చేయొద్దు, ,మాకు నీటితీరువా నుండి మినహాయింపు ఇవ్వండంటూ విజ్ఞాపన పత్రాలు అందజేశారు. సమస్య తీవ్రతకు ఇదొక మచ్చు తునక !

నెల్లూరు జిల్లా డెల్టా రైతులు ప్రభుత్వానికి విన్నపం !

ఏమిటీ వైపరీత్యం? సాగునీరు వద్దు బాబోరు అనేంతగా ఎందుకు బెంబేలెత్తారు?

ఈ ప్రశ్న అనేక అంశాలను ముందుకు తెన్తుంది. నేటి వ్యవసాయరంగ దుస్థితికి ప్రభుత్వం తెచ్చిన నల్లచట్టాల ముందస్తు ప్రభావం,కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల ''ప్రతి ధాన్యంగింజ కూడా కొనుగోలు చేస్తాం,రైతులను ఆదుకుంటాం'' అనే ప్రకటనల డొల్లతనం. నెల్లూరు జిల్లాలో 6.5 లక్షల ఎకరాలకు సాగునీటినిస్తాం.సాగుచేసుకొండని ప్రభుత్వం ప్రకటిస్తే కేవలం 1.20లక్షల ఎకరాలనే సాగు చేసి మిగిలిన భూమినంతా ఖాళీగా పెట్టేశారు.

ఎందుకని ?

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకుల బృందం దగదర్తి మండలం,అనంతవరం, ఉలవపాళ్ళ ,అల్లూరు మండల కేంద్రం, తలిమంచి, కొడవలూరు మండలం,వెంకన్నపాలెం,నెల్లూరు మండలం, పొట్టిపాలెం గ్రామాలలో రైతులవద్దకు వెళ్ళి ఎందుకు సాగు వదిలివేశారు అని పరిశీలన చేసాము. మద్ధతుధరలలో 60% మించి లేకపోవడం,తరూకం 30%అదనం,డీజిల్ రేట్లు పెరగడంతో సాగుచేస్తే తీవ్రమైన నష్టాలు రావడంతో సాగును వదిలివేశామని బదులిచ్చారు.

నెల్లూరు జిల్లాలో సుమారు 12లక్షల ఎకరాలు సాగు అయితే అందులో 9లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టులు, చెరువుల కింద వరి సాగవుతుంది. భౌగోళికంగా నెల్లూరుకున్న ప్రత్యేక పరిస్థితులలో రాష్ట్రం ఇతర ప్రాంతాలతో పంటల సీజన్‌లో వైవిధ్యం ఉన్నది.దేశమంతా సాగే ఖరీఫ్,రబీ సీజన్‌లు నెల్లూరు జిల్లాలో ఆలస్యంగా ప్రారంభం అవుతాయి.ఖరీఫ్ డిశంబరులో ప్రారంభం అవుతుంది,రబీ ఆగష్టులో ప్రారంభం అవుతుంది.నెల్లూరువారి భాషలో తొలికారుపంట, ఎడగారుపంట అని పిలుచుకుంటారు.డిశంబరులో ప్రారంభం అయ్యే తొలిగారు పంట జిల్లా అంతటా నీటిలభ్యతను బట్టి సాగు చేస్తారు,ఎడగారుపంట ప్రభుత్వం విడుదల చేసే నీటిలభ్యతను బట్టి,నీటిని విడుదల చేసినప్పుడే సాగుచేస్తారు.గత చరిత్ర అంతా 2వ పంటకు నీరు కావాలని రైతులు ఆందోళన చేసేవారు,సాగూ చేసేవారు.ఈ సంవత్సరం రాష్ట్రప్రభుత్వం, జిల్లా అధికారులు నీరు సమృద్ధిగా ఉంది,2వ పంటసాగు చేసుకొండి అని 6.5లక్షల ఎకరాలకు అనుమతి ఇచ్చారు.కాని రైతులు 1.20లక్షల ఎకరాలు మాత్రమే సాగు చేసారు.మిగిలిన 5లక్షల ఎకరాలు నీరు ఉన్నా సాగుచేయకుండా ఖాళీగా ఉంచారు.కొన్ని గ్రామాల రైతులు మా చెరువుకు,మా గ్రామాలకు నీరు విడుదల చేయవద్దు,మాకు నీటితీరువా నుండి మినహాయింపు ఇవ్వండి అని విజ్ఞాపన పత్రాలు అందించారు.ఇదీ తీవ్రత.

రైతులు తమ స్వీయ అనుభవంతో గత సంవత్సరం 2వ పంటలో వచ్చిన నష్టాలతో ఈ సంవత్సరం పంట సాగుచేయ కుండా ఖాళీగా ఉంచడమే మేలు అని నిర్ధారణకు వచ్చారు.గత సంవత్సరం 2వ పంట ఈ 6లక్షల ఎకరాలలోనూ సాగుచేశారు. ఎకరా సాగుకు ఖర్చు రూ.38వేల నుండి 40వేలు అయ్యింది.దిగుబడి మాత్రం 2పుట్లు మాత్రవే అయినాయి. పుట్టి రూ.9వేలు నుండి 10వేలకు మాత్రవే అమ్ముకో గలిగారు.రూ.20వేలు మించి ఆదాయం రాలేదు.ఎకరానికి దాదాపు రూ.20వేలు నష్టపోయిన రైతులు ఇప్పుడు నీరు ఇస్తామన్నా , ప్రభుత్వం సాగుచేయమని కోరుతున్నా సాగుకు నిరాకరించారు. సాధారణంగా 2వ పంట 3పుట్లు పండుతుంది.గత సంవత్సరం అధికవర్షాలు కారణంగా 1.5 నుండి 2 పుట్లు మాత్రవే పండింది.నెల్లూరు జిల్లాలో పుట్టి అంటే 850కిలోలు లేదా 11బస్తాలు (75కేజీలచొప్పున) .గత సంవత్సరం ప్రభుత్వం ప్రకటించిన మద్ధతుధర పుట్టికి రూ.16048/- .కానీ నెల్లూరు జిల్లాలో రైతుల వద్ద నుండి పుట్టి రూ.9వేల నుండి 10వేల రూపాయలకు మాత్రవే కొనుగోలు చేసారు.తేమ ఎక్కువ ఉందని తూకాన్ని పుట్టికి 850 కేజీల స్థానే 1100కేజీలుగా తీసుకున్నారు.దానితో ధరలో వ్యత్యాసం, తూకంలో వ్యత్యాసం కారణంగా వాస్తవానికి పుట్టికి వీరికి రూ.7650/- మాత్రమే ధర వచ్చింది.దీనితో పాటు అధికవర్షాలుకారణంగా, భూమి తేమగా ఉండడంతో డీజిల్‌రేట్లు పెరగడంవలన సాధారణంగా అయ్యే వరికోత మిషన్ ఖర్చు గంటకు ఎకరానికి రూ.2500/-ది గతసంవ త్సరం 7వేల నుండి 8వేలు దాకా అయ్యింది. ప్రతిధాన్యం గింజ కొంటామని ప్రకటించిన మన ముఖ్యమంత్రి మాటలు నెల్లూరు జిల్లాలో నీటి మూటలైనాయి. పుట్టి 850కేజీలు అయితే స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రిగారే 1050కేజీలు జిల్లాలో నిర్ణయించి మిల్లర్‌లకు వంత పాడారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు పెట్టామని చెప్పినా వాటి ఉనికే లేదు.పండిన ధాన్యాన్ని అమ్ముకోవడం నరకంతో సమానమయ్యింది.ఈ పరిస్థితులను అనుభవించిన రైతులు 2వ పంట సాగుచేసి తట్టుకోగలమనే ధైర్యం లేక సాగును వదిలివేశామని చెప్పారు. పొలాలన్నీ బీడులుగా మారిపోయాయి. మరోవైపు కేంద్రప్రభుత్వం రైతులకోసం అని తెచ్చిన ''వ్యవసాయచట్టాలు'' రైతులకూ ఎందుకూ కొరగాకపోగా మద్ధతుధరను ప్రక్కనబెట్టి కొనుగోలు చేయించడం అనుభవం అయ్యింది.

# పడగ నీడలో... పౌర భద్రత



చూస్తూ ఉండగానే పరిస్థితులు చకచకా మారడం, రోజురోజుకూ దిగజారడమంటే ఇదే. తాలిబన్లు ఒప్పుకోకపోయినా, అఫ్ఘనిస్తాన్ పరిణామాలపై అంతర్జాతీయ సమాజం ముక్తకంఠంతో ఈ మాటే అంటుంది. ఊహించని వేగంతో తాలిబన్లు కాబూల్‌ను కైవసం చేసుకున్నాక... విమానాశ్రయం వద్ద భీతావహ పరిస్థితులు చూశాక... ప్రపంచ దేశాలన్నిటికీ ఇప్పుడు అక్కడి తమ పౌరుల భద్రత ప్రధానమైంది. తమ వారందరినీ అఫ్ఘాన్ నుంచి సురక్షితంగా వెనక్కు తీసుకురావడం పెను సవాలైంది. గురువారం కాబూల్‌లో వరుస పేలుళ్ళు జరిగినట్టు తొలి వార్తలు. ప్రపంచం నివ్వెరపోయేలా పలువురు మరణించారు. అమెరికా నిర్ణయ వైఫల్యానికీ, అఫ్ఘాన్ సంక్షోభానికీ తాజా ఘటనలు దర్పణం. అమెరికన్ సైన్యం అఫ్ఘాన్‌కు ఇచ్చిన అపారమైన ఆయుధసంపత్తి తాలిబన్ల చేతిలోకి వెళ్ళింది. పదుల కొద్దీ తీవ్రవాద తండాలు జోరందుకున్నాయి. అదే ఇప్పుడు అందరిలో ఆందోళన. కాబూల్ విమానాశ్రయం వద్ద గందరగోళం కొనసాగుతోంది. వేలమంది అఫ్ఘాన్లు దేశం నుంచి ఎలాగైనా బయటపడాలని చూస్తున్నారు. విమానాశ్రయం గేటు బయట వందల మంది తిండీ తిప్పలకు కష్టపడుతూ, భరించలేని వాసన మధ్య రోజుల కొద్దీ వేచి ఉన్నారు. కానీ, తాలిబన్లు మాత్రం విమానాశ్రయానికి వెళ్ళే దోవల్లో నిర్బంధం సాగిస్తున్నారు. ఈ పరిస్థితుల్లోనూ విదేశీ శరణార్థులకూ భారత్ ఆపన్నహస్తం అందిస్తోంది. అదే సమయంలో మన దేశ అంతర్గత భద్రత సైతం కీలకమని గుర్తించింది. ఇక్కడ తాత్కాలిక ఆశ్రయం పొందాలనుకుంటున్న శరణార్థులు పాత వీసాల బదులు కొత్త ఇ%--%వీసాలు తీసుకోవాలని కేంద్రం జాగ్రత్తపడింది. ఇప్పటికే, కాబూల్ విమానాశ్రయం వద్ద 'ఐఎస్ఐఎస్' తీవ్రవాద దాడుల ముప్పు పొంచి ఉందని 4 దేశాలు హెచ్చరించాయి. వ్యక్తిగతంగా చెబితే తప్ప విమానాశ్రయానికి రావద్దంటూ బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియాలు అక్కడి తమ పౌరులను అప్రమత్తం చేశాయి. అందుకు తగ్గట్టే, ఎయిర్‌పోర్ట్ వెలుపల తాజా పేలుళ్ళు జరగడం గమనార్హం. పొరుగు దేశంలోని ఈ పరిస్థితులు, అంతర్జాతీయంగా మారుతున్న సంబంధాల నేపథ్యంలో భారత ప్రభుత్వం గురువారం జరిపిన అఖిలపక్ష సమావేశం కీలకమైంది. అఖిలపక్షంలో మొత్తం 31 రాజకీయ పార్టీల నుంచి 37 మంది రాజకీయ నేతలు హాజరయ్యారు. ప్రభుత్వం తాజా పరిస్థితినీ, దేశం తీసుకుంటున్న చర్యలనూ ప్రతినిధులకు వివరించింది. వారి సందేహాలు తీర్చే ప్రయత్నమూ చేసింది. అయితే, పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతుండడంతో, వేచిచూస్తూ ఆచితూచి అడుగేయాలన్న ప్రభుత్వ వైఖరినే అధికార, విపక్షాలన్నీ సమర్థించాయి. దాదాపు మూడున్నర గంటల పాటు జరిగిన ఈ అఖిలపక్ష సమావేశంలో కొత్తగా బయటకొచ్చిన సంగతేమీ లేకపోవచ్చు. కానీ, దేశ రక్షణ, అఫ్ఘాన్‌లోని మన పౌరుల భద్రత, మన విదేశాంగ విధానంపై పార్టీలకు అతీతంగా అందరూ ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరాన్నీ, సందర్భాన్నీ ఈ సమావేశం మళ్ళీ నిరూపించింది. వీలైనంత వేగంగా భారతీయులందరినీ కాబూల్ నుంచి వెనక్కి తీసుకురావడమే ఇప్పుడు మన ముందున్న మొదటి ప్రాధాన్యం. విదేశాంగ మంత్రి ఆ మాటే స్పష్టం చేశారు. నిజానికి, 'ఆపరేషన్ దేవీశక్తి' కింద కేంద్రం ఇప్పటికి 6 విమానాలను నడిపింది. చాలామంది భారతీయుల్ని వెనక్కి తేగలిగాం. కానీ తాలిబన్లు అనుమతించకపోవడంతో, భారత్‌కు రాలేక ఆగిపోయిన 140 మంది అఫ్ఘాన్ సిక్కుల లాంటి చాలామంది ఇంకా అఫ్ఘాన్‌లోనే ఉండిపోయారు. ముందు చెప్పినట్టే ఆగస్టు 31 కల్లా సైన్య ఉపసంహరణ పూర్తి చేస్తామని అమెరికా మాట. తాజా పేలుళ్ళతో ఎలాంటి మార్పులు వస్తాయో చెప్పలేం. ప్రస్తుతం అఫ్ఘాన్‌లో స్థిరమైన కొత్త ప్రభుత్వమంటూ ఏదీ లేదు. తాలిబన్ల సర్కారు ఏర్పాటుకు సైతం పంజ్‌షీర్ లోయ లాంటి ప్రాంతాల నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. ప్రభుత్వ ఏర్పాటులో వాటా కోరుతున్నవారూ ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఎవరితో, ఎలా చర్చలు జరపాలనే గందరగోళం నెలకొంది. అందుకే, అఖిలపక్షంలోనూ తాలిబన్లతో చర్చలపై వేచిచూసే వైఖరినే కేంద్రం పునరుద్ఘాటించింది. తెర వెనుక చర్చలు, మాటలెలా ఉన్నా అమెరికాతో పాటు రష్యా, బ్రిటన్ తదితర అనేక దేశాలు అఫ్ఘాన్‌పై ఇప్పటికైతే వేచిచూసే విధానాన్నే అనుసరిస్తున్నాయి. చైనా, పాకిస్తాన్ లాంటివి తాలిబన్లతో చర్చలకు తలుపులు తెరిచాయి. ఇది మనకు ఇబ్బందే. నిన్నటి దాకా మనకు సన్నిహితులైన రష్యా, ఇరాన్ లాంటివి కూడా మన అమెరికన్ స్నేహంతో పెడముఖం పెడుతున్నాయి. తాలిబన్ల జోరుతో, చైనా అండతో పాక్ బలం పుంజుకుంటోంది. ఇప్పుడిక భారత్ జాగ్రత్తగా దౌత్యవిధానాన్ని తీర్చిదిద్దుకోవాలి. పొరుగుతో సఖ్యత పెంచుకొనే మార్గం చూడాలి. అగ్రరాజ్యాల చెలిమితో పాటు ఇదీ కీలకమని గ్రహించాలి. మరోపక్క తాలిబన్లు భారత్ సహా వివిధ దేశాల నుంచి సాయం కోరుతున్నారు. హక్కుల ఉల్లంఘనలేవీ జరగట్లేదంటూ పెద్దమనిషిలా కనిపించేందుకు విఫలయత్నం చేస్తున్నారు. పేలుళ్ళ పాపం తీవ్రవాదుల పని అంటున్నారు. వాస్తవానికి, అఫ్ఘాన్‌లో మొత్తంగా మానవ హక్కులకే భంగం కలుగుతోందని ప్రత్యక్షసాక్షుల కథనం. దానికి తోడు ఇప్పుడీ పేలుళ్ళ బీభత్సం. ఇలాంటి చర్యలను భారత్ సహా ప్రపంచం ఖండించాలి. తక్షణ చర్యలపై దృష్టి పెట్టాలి. అమెరికా సైన్యాన్ని ఉపసంహరించాలని అనుకున్నప్పుడే, దోహాలో చర్చలు జరుగుతున్నప్పుడే ఐరాస శాంతి పరిరక్షక మిషన్‌ను ఆ ప్రక్రియలో భాగం చేసి ఉండాల్సింది. ఐరాస సహా అంతర్జాతీయ సమాజమంతా ఇలాంటి ఎన్నో జాగ్రత్తల్లో విఫలమైంది. ఆ తప్పుల ఫలితం ఇప్పుడు పేలుళ్ళ రూపంలో ప్రపంచాన్ని వెక్కిరిస్తోంది.

## వైసీపీ ఎమ్మెల్యేల ఫ్రస్ట్రేషన్

విజయవాడ, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: వైసీపీ అధికారంలో ఉంది. ఎంచక్కా మరో రెండున్నరేళ్ల పాటు అధికారం కూడా చేతిలో ఉంది. హ్యాపీగా దాన్ని అనుభవించాల్సిన ఎమ్మెల్యేలు ఎందుకు తరచూ ఫ్రస్ట్రేషన్ కి గురి అవుతున్నారు అన్నదే ఇక్కడ ప్రశ్న. ఏ ఎమ్మెల్యేను కదిపినా కూడా తెగ చికాకు పడుతున్నారు. జనాల్లోకి రావడానికి కూడా ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తున్నారు. క్యాడర్ ని కలిసేందుకు కూడా అసలు ఇష్టపడడంలేదు. ఇలా ఎందుకు జరుగుతోంది. వారు ఎందుకు హ్యాపీ మూడ్ లో లేరు అంటే దానికి సవాలక్ష కారణాలే ఉన్నాయి. తరచి చూస్తే వారు ఎందుకొచ్చిన పదవి మాకు అని తెగ బాధపడుతున్నారుట.చాలా మంది వైసీపీ ఎమ్మెల్యేలు తమ ఫ్రస్ట్రేషన్ని ఎక్కడా దాచుకోవడంలేదు. ఓపెన్ గానే వారు చెప్పేస్తున్నారు. తాము చాలా టెన్షన్లలో ఉన్నామని, తమను ఇబ్బంది పెట్టవద్దని అటు క్యాడర్ తో పాటు ఇటు అధికారులకు కూడా పదే పదే చెబుతున్నారు. విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అయితే మమ్మల్ని విలన్లను చేయదలచుకున్నారా అంటూ అధికారులు అవాక్కు అయ్యే బాంబు లాంటి మాటలనే వాడేశారు. ఎమ్మెల్యే అంటే ఏమనుకుంటున్నారు మీరు అంటూ నిప్పులే చెరిగారు. తాజాగా జరిగిన కార్పొరేషన్ మీటింగులో ఆయన ఇంజనీరింగ్ అధికారుల మీద ఒక్క లెక్కన గుస్సా అయ్యారు. తాము చెప్పిన పనులు ఎందుకు చేయడంలేదు, ఎమ్మెల్యేలు అంటే మరీ అంత చులకనా అంటూ మండిపడ్డారు కూడా. మీరు పనులు చేయరు, జనాల వద్ద మాత్రం మమ్మల్ని విలన్లుగా చేస్తారంటూ ఆవేశంతో ఊగిపోయారు కూడా.కోలగట్ల అని కాదు కానీ వైసీపీ ఎమ్మెల్యేలు అందరిదీ దాదాపుగా ఒకే రకమైన ఫీలింగ్ అంటున్నారు. అధికార పార్టీలో ఉన్న వారు అంతా నిరాశతోనే ఉంటున్నారు. ఏ ఒక్క అధికారి తాము చెప్పిన మాట వినడంలేదు. తమకు అసలు గౌరవం లేదు అన్నదే వైసీపీ ఎమ్మెల్యేల ఫీలింగ్. అయితే జనాలు ఎంత కాదనుకున్నా ఎమ్మెల్యే వద్దకు వస్తారు, సమస్యలు చెబుతారు. వాటిని తీర్చమని కూడా కోరతారు. ఆ పని మీద అధికారులకు ఫోన్లు చేసినా కలసినా కూడా వారి నుంచి సరైన రెస్పాన్స్ లేకుండా పోతోందని వైసీపీలో తీవ్రమైన అసంతృప్తి ఉంది. కోలగట్ల తో పాటు చాలా మంది ఎమ్మెల్యేలు ఇలాగే తరచూ ఆవేశానికి గురి అవుతున్నారు.ఎమ్మెల్యేలు అయితే ఏమో రాజ భోగం పడుతుంది అనుకున్నాం, కానీ అసలు ఏమీ పనులు జరగడంలేదు. చూస్తూండగానే సగం పాలన ముగిసింది. ఇక మిగిలింది కూడా ఇలాగే సాగిపోతుంది. మళ్ళీ జనాల వద్దకు వెళ్ళి ఓట్లు ఎలా అడుగుతాం అన్నదే వైసీపీ ఎమ్మెల్యేలకు పట్టుకున్న బెంగగా ఉంది. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు. దాంతో నిధులు ఏవీ రావడంలేదు. ఎమ్మెల్యేలకు ప్రతీ నియోజకవర్గానికి అభివృద్ధి నిధులు ఇస్తామని సీఎం అయిన తొలినాళ్ళలో జగన్ చెప్పుకొచ్చారు. కానీ అది ఆచరణలో ఎక్కడా అమలు కావడంలేదు. ఇక చిన్న పని దగ్గర నుంచి కూడా చేయించుకోలేని దుస్థితి. దాంతోనే ఎమ్మెల్యేలకు బీపీ పెరిగిపోతోంది అంటున్నారు. మరో వైపు ఎమ్మెల్యే కావడానికి చేసిన అప్పులకు వడ్డీలు పేరుకుపోయి ఉన్నాయి. వాటిని చూసుకుని కూడా ఎమ్మెల్యేలు తరచూ ఆగ్రహానికి గురి అవుతున్నారని అంటున్నారు. మరి వారి బాధను ఎవరు తీరుస్తారు అంటే జవాబు కష్టమే.

## రెండు నియోజకవర్గాల్లో శ్రీరామ్ పాదయాత్ర

అనంతపురం, ఆగష్టు 31, ప్రజాపాలన ప్రతినిధి: రాజకీయాలకు పాదయాత్రలకు అవినాభావ సంబంధం ఉన్న విషయం తెలిసిందే. ప్రజల నుంచి సెంటి మెంటును ప్రోదిచేసుకునేందుకు నాయకులు ఎక్కువగా అవలంభిస్తున్న కార్యక్రమాల్లో పాదయాత్రకు మించిన కార్యక్రమం మరొకటి లేదనేది వాస్తవం. ఈ క్రమంలోనే ఆదిలో వైఎస్ రాజశేఖరరెడ్డితో ప్రారంభమైన పాదయాత్ర పాలిటిక్స్‌ను.. తర్వాత.. చంద్రబాబు కూడా అందుకున్నారు. ఇక, ఆ తర్వాత వైఎస్ కుమార్తె.. షర్మిల, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ కూడా పాదయాత్రలను చేసిన వారే. తెలుగు గడ్డపై పాదయాత్రల రాజకీయాలకు ఉన్న సెంటిమెంట్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే ?ఈ క్రమంలో పాదయాత్రల ద్వారా ఆయా నేతలు ముఖ్యమంత్రులు కూడా అయ్యారు. వైఎస్, జగన్, చంద్రబాబు పాదయాత్రల ద్వారా.. ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. దీంతో ఇప్పటి తరం నేతలు కూడా ఇదే మార్గం పట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో అనంతపురం జిల్లాకుచెందిన పరిటాల ఫ్యామిలీ.. కొన్నాళ్లుగా ఇదే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాలు చేస్తున్న పరిటాల కుటుంబానికి ఇక్కడ మంచి ఫాలోయింగ్ ఉంది. అయితే.. గత ఎన్నికల్లో మాత్రం పరిటాల వారసుడిగా రంగంలోకి వచ్చిన శ్రీరామ్.. రాప్తాడు నుంచి పోటీ చేసి ఓడిపోయారు.అయితే.. వచ్చే ఎన్నికల్లో ధర్మవరం నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో చంద్రబాబు నుంచి కూడా సానుకూల సిగ్నల్ అందినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో తన వైపు ప్రజలను తిప్పుకొనేందుకు శ్రీరాం పాదయాత్ర ను ఎంచుకుంటున్నట్టు సమాచారం. అనంతపురం జిల్లాలో తమ ఫ్యామిలీకి పట్టున్న నియోజకవర్గాల్లో శ్రీరామ్ పాదయాత్ర చేసేందుకు రెడీ అవుతున్నారట. తాను పోటీ చేయాలని అనుకుంటోన్న ధర్మవరం నియోజకవర్గంలో ఈ పాదయాత్ర ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది.ఆ తర్వాత రాప్తాడు, పెనుగొండ నియోజకవర్గాల్లోనూ ఇది కొనసాగుతుందని అంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత పరిటాల ఛరిష్మా తగ్గిందన్న టాక్ వినిపిస్తోంది. ప్రజలను మళ్లీ పరిటాల ఫ్యామిలీ వైపు తిప్పుకోవడంతోపాటు.. తన రాజకీయాల ను బలోపేతం చేసుకునేదిశగా శ్రీరాం.. వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని నిర్ణయించుకున్నారు. అందుకు పాదయాత్రను ఎంచుకున్నరా?. దీనికి సంబంధించి త్వరలోనే క్లారిటీ వస్తుందని అంటున్నారు పరిటాల వర్గం నేతలు.



## 'శాకుంతలం' చేయటం వెనుక అసలు విషయాన్ని చెప్పిన సామ్





ఈ మధ్యన సామ్ అదే పనిగా వార్తల్లో నానుతోంది. ఇంతకాలం అయితే గ్లామర్ షోతోనో.. తన సినిమాలు.. షోలతోనో.. చైతూకు సంబంధించి విషయాలతోనో ఉండే ఆమె..అందుకు భిన్నంగా కొంతకాలంగా కొత్త తరహా వార్తల్లో ఆమె పేరు వినిపిస్తోంది. సోషల్ మీడియాలో 'అక్కినేని' ట్యాగ్ తొలగించి.. 'ఎస్'కే పరిమితం కావటం. ఎందుకిలా? అంటే అందుకు సూటి సమాధానం చెప్పని ఆమె వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అంతేనా.. కొన్ని వెబ్ సైట్లలో నాగచైతన్యతో రచ్చ నడుస్తోంది.. వారిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయని.. విడిపోయినట్లుగా రాసేశాయి. అంతేనా.. ఒక అడుగు ముందుకు వేసి.. వివాహ బంధాన్ని 'భరణం'తో లెక్క తేల్చే పనిలో ఉన్నట్లుగా రాశాయి. సెలబ్రిటీల సంగతులంటేనే ఆసక్తి ఉంటుంది. అందునా స్టార్ స్టేటస్ ఉన్న సమంత లాంటి వారికి సంబంధించిన ఊహాగానాలు.. కొత్త తరహా సంగతుల మీద ఉండే ఆసక్తి అంతా ఇంతా కాదు. సాధారణంగా తమకుసంబంధం లేని అంశాల మీద అదే పనిగా ప్రచారం జరగటం.. చర్చ అంతకంతకూ ఎక్కువై రచ్చగా మారుతున్నప్పుడు కల్పించుకొని.. కొట్టిపారేస్తుంటారు. కానీ.. సామ్ మాత్రం ఆ పని చేయలేదు. తాజాగా ఒక ఆంగ్ల మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ.. సోషల్ మీడియా ఖాతాలో 'ఎస్' పేరును పెట్టుకోవటం వెనుక కారణం ఏమిటని అడిగితే.. తనకు చెప్పటం ఇష్టం లేదని తేల్చేసింది. విషయం ఏదైనా సరే తనకు స్పందించాలనిపిస్తేనే మాట్లాడతాను తప్పించి.. ఇప్పుడు మాట్లాడలేనని తేల్చింది. దీంతో.. సమ్ థింగ్ రాంగ్ అన్న మాట వినిపిస్తోంది. ఇదిలా ఉంటే.. ఆమె నటిస్తున్న శాకుంతలం అందరిని ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో రాజకుమారిగా నటించాలన్న తన కోరిక తీరుతుందని చెప్పింది. ఈ సినిమాను ఎంపిక చేసుకోవటానికి.. ఓకే చెప్పటానికి కారణం చెప్పేసింది. గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ మధ్యనే షూటింగ్ స్టార్ట్ కావటం తెలిసిందే. పురాణగాథ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. తాను చిన్నప్పటి నుంచి డిస్నీ సినిమాల్ని చూస్తూ పెరిగానని.. వాటి ప్రభావం తనపై ఎక్కువని చెప్పింది. తనకు డిస్నీయానిమేటెడ్ పాత్రలు స్ఫూర్తి అని.. మనుషుల కంటే అవే భావోద్వేగాలు చక్కగా పలికిస్తాయని చెప్పిన ఆమె.. వాటి ప్రభావంతోనే ఇతిహాసాల్లో నటించాలన్న కోరిక మొదలైనట్లుచెప్పారు. రాజకుమారిగా కనిపించాలని అనుకునేదాన్నని..శాకుంతలంతో ఆ కోరిక తీరనుందని చెప్పింది. దీంతో.. శాకుంతలం ప్రాజెక్టుకు ఓకే చెప్పటానికి వెనుకున్న కారణం ఏమిటన్నది సమంత ఫుల్ క్లారిటీ ఇచ్చేసిందని చెప్పాలి.

## మాస్ మహారాజ్ ఫీస్ట్ అప్పుడు ఫిక్స్?




మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం పలు సాలిడ్ చిత్రాల షూట్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే వాటిలో ఆల్ మోస్ట్ కంప్లీట్ అయ్యిపోయిన చిత్రం "ఖిలాడి". లాస్ట్ మాస్ బ్లాక్ బస్టర్ చిత్రం "క్రాక్" తర్వాత వస్తున్న సినిమా ఇది కావడంతో భారీ అంచనాలు కూడా దీనిపై నెలకొన్నాయి. దర్శకుడు రమేష్ వర్మ ఈ చిత్రాన్ని రవితేజ కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో మరియు భారీ యాక్షన్ థ్రిల్లర్ గా ప్లాన్ చేస్తున్నారు.మరి ఇదిలా ఉండగా ఈ చిత్రం నుంచి కొన్ని రోజుల్లోనే ఫస్ట్ సింగిల్ రెడీ అవుతుండగా ఈ చిత్రం రిలీజ్ కి కూడా ముహూర్తం ఫిక్స్ అయ్యినట్టు తెలుస్తుంది. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రాన్ని మేకర్స్ ఈ ఏడాది దీవాళీ రేస్ లో నిలపాలని చూస్తున్నారట. ఇక ఈ చిత్రంలో రవితేజ ద్యూయల్ రోల్ చేస్తుండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే పెన్ స్టూడియోస్ మరియు ఏ స్టూడియోస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## సోడాల శ్రీదేవి తల్లి కాబోతోందా..?



తెలంగాణ వరంగల్ అమ్మాయి ఆనంది తెలుగులో కంటే తమిళంలో హీరోయిన్ గా మంచి క్రేజ్ తెచ్చుకుంది. 'ఈ రోజుల్లో' చిత్రంతో తెరంగేట్రం చేసిన ఆనంది.. 'బస్ స్టాప్' 'నాయక్' వంటి చిత్రాల్లో నటించిన తర్వాత కోలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. తమిళ నాట స్టార్ స్టేటస్ అందుకుని అక్కడ వరుస సినిమాలు – వెబ్ సిరీస్ లతో బిజీగా మారిపోయింది. దీంతో మరోసారి తెలుగు దర్శకనిర్మాతల చూపు ఆనంది పై పడింది. యువ హీరో తేజ సజ్జా డెబ్యూ మూవీ 'జాంబీ రెడ్డి' సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. ఈ క్రమంలో లేటెస్టుగా సుధీర్ బాబు – డైరెక్టర్ కరుణ కుమార్ కాంబినేషన్ లో రూపొందిన 'శ్రీదేవి సోడా సెంటర్' సినిమాలో ఆనంది హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్ళు రాబడుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు వంటి వారు కూడా ఆనంది పెర్ఫార్మన్స్ ని మెచ్చుకున్నారు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ లో ఆమె పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది.'శ్రీదేవి సోడా సెంటర్' సినిమా ప్రమోషన్స్ లో ఆనంది కనిపించకపోవడానికి వేరే బలమైన కారణం ఉందని తెలుస్తోంది. ఆమె ఇప్పుడు గర్భవతిగా ఉండటం వల్లనే బయటకు రాలేదని టాక్ నడుస్తోంది. కోలీవుడ్ అసిస్టెంట్ డైరెక్టర్ సోక్రటీస్ ను ప్రేమించిన ఆనంది.. పెద్దల అంగీకారంతో ఈ ఏడాది జనవరి 7న వరంగల్ లో నిరాడంబరంగా వివాహం చేసుకుంది. ఇప్పుడు ఆమె గర్భం దాల్చినట్లు.. ఆరో నెల నడుస్తుండటంతో సినిమా ప్రమోషనల్ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని టాక్ వినిపిస్తోంది. ఇందులో నిజమెంతో తెలియాల్సి ఉంది.

## ఎన్టీఆర్ తో విభేదాలపై క్లారిటీ ఇచ్చిన బండ్ల..!



హాస్యనటుడుగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన బండ్ల గణేష్.. తర్వాత రోజుల్లో భారీ బడ్జెట్ తో సినిమాలు నిర్మించే నిర్మాతగా ఎదిగారు. పరమేశ్వర ఆర్ట్స్ అనే పేరుతో ప్రొడక్షన్ హౌస్ ని ప్రారంభించి స్టార్ హీరోలతో సినిమాలు నిర్మించారు. రవితేజ – పవన్ కళ్యాణ్ – అల్లు అర్జున్ – రామ్ చరణ్ – ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోలతో బండ్ల సినిమాలు తీశారు. బిజీ ప్రొడ్యూసర్ గా ఉన్న గణేష్.. 2015 లో 'టెంపర్' సినిమా తర్వాత మరో చిత్రాన్ని నిర్మించలేదు. ఆ సమయంలో ఎన్టీఆర్ తో బండ్ల గణేష్ కు ఏవో గొడవలు జరిగినట్లు అప్పట్లో కథనాలు పుట్టుకొచ్చాయి.హీరో సచిన్ జోషి సైతం ఓ సందర్భంలో మాట్లాడుతూ.. బండ్ల గణేష్ ను ఇంటి బయటే ఉంచి తనతో మాట్లాడాలని.. అతని కోసం కాదు నీ కోసం సినిమా చేస్తానని ఎన్టీఆర్ అన్నట్లుగా చెప్పుకొచ్చాడు. దీంతో బండ్ల కు తారక్ తో విభేదాలు ఉన్నమాట నిజమే అందరూ అనుకున్నారు. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన బండ్ల ఆ విషయంపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. అది కేవలం మిస్ కమ్యూనికేషన్ వల్ల మాత్రమే జరిగిందని అన్నాడు.ఎంతో అన్యోన్యంగా ఉండే భార్యా భర్తల మధ్యలో అలాగే అన్నాచెల్లెళ్ల మధ్య లో కూడా విభేదాలు రావడం సహజమని.. అలాగే తనకు కూడా మిస్ కమ్యూనికేషన్ వల్ల ఒక చిన్న డిస్కషన్ జరిగిందని బండ్ల గణేష్ చెప్పాడు. అంతేకాని ఇద్దరి మధ్య మరే ఇతర గొడవలు ఏమీ లేవని బండ్ల వెల్లడించారు. ఏదేమైనా అప్పట్లో బండ్ల గణేష్ మీద ఎన్టీఆర్ కోపడ్డట్లు వచ్చిన వార్తల్లో ఎంతో కొంత నిజం ఉందనేది అర్థం అవుతోంది. ఇకపోతే 'టెంపర్' తర్వాత సినిమాలకు దూరమైన బండ్ల గణేష్.. రాజకీయాల్లో కూడా అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నం చేసి విఫలం అయ్యారు. 'సరిలేరు నీకెవ్వరు' చిత్రంతో మళ్ళీ సినిమాల్లోకి వచ్చిన బండ్ల.. ఇప్పుడు హీరోగా ఓ సినిమా చేస్తున్నాడు. ఇదే క్రమంలో ప్రొడ్యూసర్ గా కూడా బిజీ అవ్వాలని ప్లాన్ చేసుకుంటున్నారు.

## డేవిడ్ గా "గల్లీ రౌడీ" లో వైవా హర్ష!



జీ. నాగేశ్వర్ రెడ్డి దర్శకత్వం లో సందీప్ కిషన్ హీరోగా, నేహా శెట్టి హీరోయిన్ గా తెరకెక్కుతున్న తాజా చిత్రం గల్లీ రౌడీ. రొమాంటిక్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రం లో వైవా హర్ష డేవిడ్ పాత్రలో నటిస్తున్నారు. డేవిడ్ విథౌట్ కోవిడ్ అంటూ తాజాగా చిత్ర యూనిట్ వైవా హర్ష కి సంబంధించిన క్యారెక్టర్ విడియో ను విడుదల చేయడం జరిగింది. నేడు వైవా హర్ష పుట్టిన రోజు సందర్భంగా విడుదల అయిన వీడియో ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అందులో వైవా హర్ష తనదైన శైలి లో కామెడీ పండించారు. ఈ చిత్రాన్ని ఎంవీవీ సినిమాస్ పతాకంపై ఎంవివి సత్యనారాయణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి చౌరస్తా రామ్ సంగీతం అందిస్తున్నారు.

## మెగా యువహీరోల్లో ముందు చూపుతో ఆలోచిస్తున్నాడట!



మెగా అల్లుడు కళ్యాణ్ దేవ్ విజేత చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైన సంగతి తెలిసిందే. తొలి సినిమాతో కళ్యాణ్ నటుడిగా పాస్ అయ్యారు. కమర్షియల్ గా సినిమా పెద్ద సక్సెస్ కానప్పటికీ కంటెంట్ హైలైట్ అయింది. కళ్యాణ్ లో నటుడు పరిణతి చెందాల్సి ఉందని క్రిటిక్స్ విశ్లేషించారు. ఆ తర్వాత సూపర్ మచ్చి అనే సినిమా ప్రారంభించారు. ఈ చిత్రం రిలీజ్ కు రెడీగా ఉన్నా..క్రైసిస్ వల్ల అంతకంతకు ఆలస్యమవుతోంది. మధ్యలో మరో సినిమా కమిట్ అయినా ఆ ప్రాజెక్ట్ రద్దయింది. ప్రస్తుతం కిన్నెరసాని అనే సినిమా చేస్తున్నారు. దీనికి సంబంధించి ఇటీవలే టైటిల్ ప్రకటన వెలువడగా మంచి స్పందన లభించింది. ఇది డిఫరెంట్ జోనర్ సినిమాగా తెలుస్తోంది. ఇందులో కళ్యాణ్ పాత్ర రొటీన్ కు భిన్నంగా ఉంటుంది. వైవిధ్యమైన యూత్ ఫుల్ లవ్ స్టోరీలో ఆసక్తికర పాత్రలో కనిపిస్తాడట. ఒక రకంగా ఇది ప్రయోగాత్మక చిత్రంగానే కనిపిస్తుంది. థీమ్ ఆఫ్ కిన్నెరసాని ప్రమోషన్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. సస్పెన్స్ హారర్ క్రైమ్ థ్రిల్లర్ మిక్స్ డ్ తో ఆసక్తికరంగా కనిపిస్తోంది. నేపథ్య సంగీతం.. కళ్యాణ్ దేవ్ లుక్ ఫ్రెష్ ఫీల్ ని తీసుకొచ్చాయి. కిన్నెరసాని ఎంపికతో మెగా అల్లుడిలో కొత్త యాంగిల్ కూడా బయటపడింది. మెగా హీరోలందరి కంటె డిఫరెంట్ గా తనని తాను ప్రెజెంట్ చేసుకోవాలన్న తాపత్రయం అతడిలో కనిపిస్తోంది. ఇలాంటి కొత్తదనంతో స్పెషల్ జానర్ చిత్రాల్ని ఇప్పటివరకూ మెగా హీరోలెవ్వరూ చేయలేదు. కమర్షియల్ మాస్ ఇమేజ్ నేపథ్యం ఉన్న కథలనే మెగా యువ హీరోలంతా ఎంపిక చేసుకుంటున్నారు. కానీ కళ్యాణ్ సూపర్ మచ్చి లాంటి కమర్షియల్ కథాంశాలకు ఛాన్స్ ఇస్తూనే..మరోవైపు డిఫరెంట్ జానర్లను టచ్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. యంగ్ హీరో నిఖిల్.. శర్వానంద్ కెరీర్ ఆరంభంలోనే ప్రయోగాలతో సక్సెసయ్యారు. అదే బాటలో కళ్యాణ్ కంటెంట్ తోనే సక్సెస్ అవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. తనని ప్రేక్షకుల్లో బలంగా ప్రోజెక్ట్ చేయాలంటే స్క్రిప్టు లు చాలా కీలకం. కంటెంట్ ఉన్న స్క్రిప్టులతో యువహీరోలు రాణిస్తున్నారు కాబట్టి అదే పంథాలో వెళ్లాలనేది అతడి ఆలోచన. ఇప్పుడు ఇతర హీరోలతో పోల్చి చూస్తే.. కళ్యాణ్ దేవ్ ఆ విషయంలో ఇంకాస్త ముందుగానే మేల్కొని ప్లాన్ ని ఛేంజ్ చేశారట.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com